
వేదాంగాలు

# వాస్తు ప్రశ్నలు-సమాధానాలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని ఇంటర్నెట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. సేకరణ కర్త పేరు మాకు తెలియరాలేదు, అయినా వారు మంచి సేవ చేసారు కావున ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. దీనిద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్ధులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
2) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
3) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో ఇంటర్నెట్ నుంచి సేకరించి ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation


సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

# వాస్తు ప్రశ్నలు - సమాధానములు

వివిధ వాస్తు సందేహాలను తీర్చు ఉద్గ్రంథము

రచన :

- సురేష్



# అంకితం



**ధీన జన భాందవ్వుడు, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, అర్ధనిమీలిత నేత్రుడు, ముక్కంటి, ఆనంద స్వరూపుడు, అనాధ రక్షకుడు, పిలిస్తే పలుకు శ్రీ శ్రీశైల మల్లయ్య, మాతాభ్రమరాంబికలకు, వినయపూర్వక భక్తి ప్రపత్తులతో......**

– సురేష్

## కృతజ్ఞతలు

**1. ఈ పుస్తకములో గల గురువు మరియు శిష్యుల థీమ్‌ను అందించి ఒక ఆలోచనను కలిగించి పుస్తకమును ముందుకు నడిపించిన రాజస్థాన్ రాష్ట్ర రాజధాని జైపూర్ నందలి సాయి భరద్వాజ్‌కు,**

**2. కేరళ రాజధాని త్రివేండ్రం నగరం యందలి రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీ మహీరామచంద్ర గారికి,**

**3. నిబద్ధత, ఓర్పు, అంకిత భావం, ఆదర్శ భావములు గల మా డి.టి.పి. ఆపరేటర్స్ చిరంజీవులు షేక్షావలి మరియు విద్యారూపికు,**

**4. ఏ పుస్తకము వ్రాస్తున్నారు, నా సలహా ఏమైనా కావాలా అని అడిగి మరీ సహాయం చేసే నా ఆత్మీయుడు గుంటుపల్లి వేంకట సత్యసాయిరాం, ఆస్ట్రాలజర్, హైదరాబాద్ వారికి,**

## ప్రత్యేక కృతజ్ఞతలు

పూర్వకాలం రాజులు రచయితలను ప్రోత్సహించి పోషించేవారు. నేడు రచయితలకు పోషణ కరువై రచనలు రావాలంటేనే కష్టమైపోతున్నది. రాజులాగా బాధ్యత తీసుకొని నన్ను శతాధా ప్రోత్సహిస్తున్న **మీకు...**

# ముందుమాట

అనేక మంది ప్రజలు వాస్తు విషయమై వివిధ రకాలైన ప్రశ్నలను అడుగుతుంటారు. ఏ వాస్తు శాస్త్రవేత్తకు అయిననూ ఎక్కువ ప్రశ్నలకు సమాధానం చెప్పవలెనన్న సమయము సరిపోదు మరియు చెప్పిందే చెప్పాలంటే కాస్త విసుగ్గా వుంటుంది. ప్రశ్నలు అడిగే వారు ఎవరో, ఏమో, ఎక్కడి వారో తెలియదు. కానీ ఫోన్ చేసిన వారందరికీ సమాధానాలు చెప్పాలి. లేకపోతే ప్రశ్నలు అడిగిన వారు నొచ్చుకుంటారు. మహబూబ్ నగర్ జిల్లా జట్రపోల్ అను దేవాలయాల గ్రామంలో శ్రీ పి. భాస్కర్ రెడ్డి అను వారు సిమెంట్ వ్యాపారం మరియు వ్యవసాయము చేయుదురు. వీరు వాస్తు శాస్త్రంపై ప్రశ్నలు మరియు సమాధానములు కలిగిన పుస్తకమును ఎందుకు విడుదల చేయరాదని నన్ను ప్రోత్సహించారు. నేను వ్రాసిన ఏ వాస్తు పుస్తకంలో కూడా డైరెక్ట్‌గా ఎవరి పేరు మరియు ఊరు ప్రస్తావించలేదు. దీనికి కారణం కూడా నేను వ్రాసిన పుస్తకాలలో తెలపడము జరిగినది. కానీ శ్రీ భాస్కర్ రెడ్డి గారు తన పేరును నిరభ్యంతరంగా ప్రచురించండని తెలిపారు. (ప్రస్తుతం శ్రీ భాస్కర్ రెడ్డిగారు హైదరాబాద్‌లో చాలా పెద్ద పెద్ద రోడ్డు కాంట్రాక్ట్ పనులు చేస్తున్నారు).

మీరు వ్రాసిన ప్రశ్నలు సమాధానాల పుస్తకమును "ఇ–బుక్" గా విడుదల చేయమని బాగా ఒత్తిడి చేసి "ఇ–బుక్"లను విడుదల చేయించుకున్న శ్రీ సత్య మేడమ్, శ్రీ ప్రణవ్‌కుమార్, శ్రీ చంద్రశేఖర్, శ్రీ జాన్‌అబ్రహాం, శ్రీ బద్రీనారాయణ్, శ్రీ వేణుగోపాల్ (స్విర్జల్యాండ్) గార్లకు, (ప్రస్తుతం శ్రీ జాన్‌అబ్రహాం గారు కంపెనీ మారడం వల్ల అమెరికాకు బదిలీ అయ్యారు).

ఇంకా ఎక్కువుగా వాస్తు పుస్తకములను రచించమని నన్ను ఎందరో కోరడం జరుగుతున్నది. భవిష్యత్తులో కోరిన పుస్తకాలన్నింటిని రచించడానికి శాయాశక్తులా ప్రయత్నం చేస్తాను. ఈ పుస్తకములో వాస్తు శాస్త్రంపై ప్రశ్నలు మరియు సమాధానములను ఇవ్వడము జరిగినది. అనేక రకాలైన ప్రశ్నలు మరియు వాటికి సమాధానములను పొందవచ్చును. ఎన్నో యేళ్ల తర్వాత వాస్తు శాస్త్రంపై నేను రచిస్తున్న పుస్తకాలను ఆదరించి నన్ను వివిధ రకాలుగా ప్రోత్సహిస్తున్న మీ అందరికీ ఏమిస్తే ఋణం తీరుతుందో తెలియడం లేదు. ముఖ్యంగా మీ ప్రేమ, అభిమానములకు హృదయం పులకించి పోతున్నది. ధన్యవాదములు.

ఈ పుస్తకమును మీరు తూర్పు దిశగా కూర్చొని చదవడం వల్ల ఈ పుస్తకములో వేసిన నమూనా పటములన్నియూ స్పష్టంగా అర్థము కాగలవు. మరియు తూర్పుకు కూర్చొని చదవడము కూడా వాస్తు శాస్త్ర రీత్యా మంచిది.

రచయిత

– సురేష్

## విషయ సూచిక


1. వాస్తు శాస్త్ర అవగాహన
2. వాస్తు గురించి క్లుప్తంగా
3. వాస్తులో శాస్త్రీయత ఉందా?
4. వాస్తు శాస్త్ర పురాణము
5. వాస్తు ఎవరికి పని చేస్తుంది
6. పంచ భూతాలు వివరణ
7. పరిసరాల వాస్తు
8. వాస్తు దోషాలు
9. వాస్తుపై విమర్శలు
10. **వాస్తుపై ప్రశ్నలు, సమాధానములు**
11. వాస్తు చూసే వారికి కొన్ని సలహాలు
12. నన్ను ఎలా కలవాలి
13. గౌరవనీయ ప్రభుత్వాలకు విజ్ఞప్తి
14. రక్తదానం చేయండి
15. నిధులు ఎలా తీయాలి
16. రాజకీయ నాయకులు - వాస్తు
17. ప్రయోగాలు చేస్తున్నారా! జాగ్రత్త
18. పద్ధతి
19. కిం కర్తవ్యం

# వాస్తు ప్రశ్నలు - సమాధానాలు

## వాస్తు శాస్త్ర అవగాహన

కొలిచిన వారికి కొలిచినంత, కోరిన వారికి కోరినంతలాగా ఆ భగవంతుని సృష్టిలోని ఒక శాస్త్రమే ఈ వాస్తు శాస్త్రము. నేటికీ వివిధ శాస్త్రాలలో నిష్ణాతులైన నిపుణులు సైతం వారు సాధించిన ఎన్నో విజయాలను పక్కన పెట్టి భగవంతుని శక్తిని ఎన్నో రీతులా తలుస్తున్నారు. ఉదాహరణకు మంచి పేరు సంపాదించుకున్న హృద్రోగ నిపుణులు డాక్టర్ అజయ్ శర్మ, ముంబాయి వారు ప్రతి ఒక్క విషయానికి భగవంతున్ని ముడి పెట్టరు. తన స్వశక్తిని సంపూర్ణంగా నమ్ముతారు. ఈయన నిపుణుడైన వైద్యులు. వీరి సంపాదన అంతా కోట్ల రూపాయల్లోనే వుంటుంది. చివరికి ఒక పేషెంట్ విషయంలో నాకు డాక్టర్ గారికి పెద్ద చర్చ జరిగినది. చివరికి డాక్టర్ గారు ఏ విషయమైనా భగవంతుని దయ లేనిది జరగదు అని ఒప్పుకోవలసి వచ్చింది. అలాగని రోగము వస్తే వైద్యున్ని సంప్రదించకుండా ఉండలేము కదా! మన పని మనదే. విధి పని విధిదే. ఈ డాక్టర్ గారికి వాస్తు శాస్త్రంపై ఎంత మాత్రమూ విశ్వాసము లేదు. రాలి పడేంత డబ్బు ఆయన దగ్గర వుంది. అయితే ఈయన గృహము నిర్మించే సమయంలో ఈయన సతీమణి గృహాన్ని వాస్తు శాస్త్ర రీత్యా నిర్మింప చేసింది. చివరికి సుదీర్ఘ చర్చ తర్వాత డాక్టర్ గారు వాస్తు శాస్త్ర ఔన్నత్యాన్ని గుర్తించారు. మరియు చివరికి ఒప్పుకున్నారు. ఏదైతేనేం వారికి మరియు నాకు దాదాపుగా రెండు గంటల సమయము వ్యర్థమైంది. డాక్టర్ గారు ఇంత సమయాన్ని మాటల కోసం మరియు ఇతర శాస్త్రం కోసం చర్చించడాన్ని డాక్టర్ గారి పి.ఎ. కూడా నమ్మలేక పోయారు. నేను బయటకు వచ్చే సమయంలో పి.ఎ.గారు నాతో ఒక మాట మాట్లాడుతూ ఇంత బిజీ డాక్టర్ ఇంత సమయాన్ని వ్యర్థం చేయడము నా అనుభవములో ఇదే మొదటిసారని తెలిపారు.

దీన్ని బట్టి మనకు ఒక విషయము అర్థమవుతుంది. నమ్మని విద్యావంతుల ముందు కూడా చర్చ సాగడము జరిగితే వాస్తు శాస్త్ర ఔన్నత్యం తప్పకుండా బయటకు వస్తుంది. ఈ వాస్తు శాస్త్రం నిరూపితమైనది. నమ్మిన వారికి, నమ్మని వారికి ఎవరికైననూ శాస్త్రం తప్పకుండా పని చేస్తుంది. నమ్మకంతో శాస్త్రమునకు పని లేదు. ఎంత మందిని నమ్మించగలము, లేక నమ్మించ లేము అనే విషయము ప్రక్కన పెడితే వ్యక్తిగతంగా ఎంత మందిని కలిసి వారిని ఒప్పించగలము మరియు వారిచే వాస్తు శాస్త్రాన్ని పాటింప చేయగలము అనే విషయము విపరీతమైన సమయ వ్యర్థాన్ని కలిగి ఉన్నది. మనకున్న సమయము చాలా తక్కువ. ప్రతి క్షణము వాడుకోవాలి. ధనాన్ని వ్యర్థం చేసినా సంపాదన చేసుకోవచ్చు. కానీ కోల్పోయిన సమయాన్ని మాత్రం వెనుకకు తెచ్చుకోలేము, తిరిగి సంపాదించలేము. అందుకే వాస్తు శాస్త్రము అంటే నమ్మని వారి గురించి కాసేపు పక్కన పెడదాము. ప్రస్తుతము మనము విజ్ఞులైన మీలాంటి వారితో మాత్రమే ముందుకు వెళ్లాలని నిర్ణయించుకుందాము.

వాస్తు శాస్త్రంను పాటిస్తే మనకు ఏమైనా ప్రయోజనము ఉందా? అనే విషయము చాలా మంది మదిలో తొలుస్తూ వుంటుంది. వాస్తు పాటిస్తే ఎంత వరకు బాగుపడగలము. లాభమేమిటి. దీనివల్ల ధన నష్టము ఎంత వుంటుంది. ఇత్యాది విషయాలను ఆలోచన చేస్తే....

వాస్తు పాటించడం వల్ల మీకు మనశ్శాంతి జీవితము లభిస్తుంది. మీరు చేయు పనుల్లో అభివృద్ధి కనిపిస్తుంది. ఈ రెండు విషయాలే వాస్తు ఫలితాలుగా మనము గమనించాలి. ప్రపంచంలోనే కుభేరులంతటి ధనవంతులు సైతం మనశ్శాంతిని కోల్పోయి వివిధ రకాలైన సమస్యలతో బాధ పడుతున్నారు. వీరికి కావలసింది ధనమో, భవంతులో, ఆస్థులో కాదు, మనశ్శాంతి కావాలి. ఇటువంటి వారు వాస్తు శాస్త్ర రీత్యా నిర్మాణమైన గృహములో నివసిస్తే వీరికి

తప్పకుండా మనశ్శాంతి ఏర్పడుతుంది.

ఒక కుటుంబంలో ముగ్గురు కుమారులు వున్నారు. వారు ఉన్న గృహము వాస్తు శాస్త్ర రీత్యా నిర్మింపబడలేదు. ముగ్గురు కుమారులు సోమరులై బజారులు తిరగడం పోకిరీలుగా తయారు కావడము, జులాయి పనులు చేయడము, సమయమును వృర్థంగా గడపడము జరుగుతుంటుంది. అయితే వీరి మనస్సులో ఒక భావన మాత్రమూ మిగిలిపోయి వుంటుంది. చాలా మంది ఏదో ఒక వ్యాపారమో, ఉద్యోగమో, వృత్తి ద్వారానో అభివృద్ధి చెందుతూ వున్నారు. మేమెందుకు ఇలా అయిపోయాము అని మదన పడుతూ వుంటారు. ఇటువంటి వారి గృహము వాస్తు శాస్త్ర రీత్యా సవరణ కావిస్తే వారి కోరికలు తప్పకుండా తీరుతాయి. జీవన భృతి లభిస్తుంది. పెంకి తనం పోయి సమాజంలో బాధ్యత గల పౌరులుగా జీవనాన్ని కొనసాగిస్తారు. ఇది వాస్తు చేసే పని.

వాస్తు శాస్త్ర రీత్యా గృహాన్ని నిర్మింప చేసుకుంటే ఎవరు ఏ పనిలో వున్నా వారికి అభివృద్ధి తప్పకుండా కానవస్తుంది. ఈ విషయాన్ని మనము ప్రత్యేకించి దృష్టిలో వుంచుకొని మన గృహాలను వాస్తు శాస్త్ర రీత్యా నిర్మాణము కావించుకోవడము ఉత్తతమమని తెలుసుకోవడము ఉపయోగిస్తుంది.

వాస్తు శాస్త్రంపై పూర్తిగా అవగాహన కలగాలంటే 1, 2 కాగితాల వల్ల సులభ సాధ్యం కాదనే విషయము మీకు స్పష్టంగా తెలుసును. అయినా మనమిక్కడ ఓ చిన్న ప్రయత్నాన్ని చేశాము.

మనము ఈ పుస్తకములో వాస్తు శాస్త్రంపై ప్రశ్నలను మరియు వాటి సమాధానములను తెలుసుకుందాము. పుస్తకము చేతిలో పట్టుకున్న తర్వాత ఆద్యంతము ఉత్సాహంగా చదివేలా రచయిత జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రత్యేకించి పుస్తకమంతయూ శాస్త్రంపైననే నడుస్తూ వుంటే చదువు వారికి కాస్త ఇబ్బందిగా వుండవచ్చు లేదా బోర్ కొట్టడములాగా ఉండవచ్చు. దీన్ని దృష్టిలో ఉంచుకొని **'శుభవాస్తు'** పుస్తకమును రచించడము జరిగినది. అందుకే కాబోలు ఊహించిన దాని కన్నా ఎన్నో రెట్లు **'శుభవాస్తు'** పుస్తకాలు అమ్ముడు పోయాయి. చదివిన వారందరూ అనేక రీతుల్లో పొగడటం జరిగినది. వెయ్యికి ఒకరిద్దరు మాత్రం పుస్తక రచన నచ్చలేదని తెలిపారు. సహజంగా పదికి ఒకరు లేదా ఇద్దరు పుస్తకాన్ని నప్పకపోవచ్చు. అయితే మీరెంతో ఇష్టపడే **'శుభవాస్తు'** వాస్తు పుస్తకానికి వెయ్యికి ఒకరు లేదా ఇద్దరు అసంతృప్తిని తెలియ పరిచారు. అయితే ఈ అసంతృప్తి అనునది చాలా తక్కువ మోతాదులో వుండడము గమనించదగ్గ విషయము. ఎక్కువ శాతము ప్రజలు మాత్రం ఒక విషయాన్ని చాలా స్పష్టంగా తెలిపారు. అదేమిటంటే 527 పేజీలు గల పుస్తకాన్ని ఇంత తక్కువ ధరలో ఎలా ఇచ్చారని మరియు విషయము చాలా స్పష్టంగా అర్థమైందని ధన్యవాదములు తెలుపుకున్నారు. ఇంతకంటే ఏ రచయితకైనా ఇంకేమి కావాలి. ప్రతి రోజూ మనము తినే ఆహారంలో ఒక రోజు అయిననూ ఉప్పు లేదా కారము ఎక్కువ తక్కువ కావడము జరగదా! అలాగని ప్రతి దినమూ ఆహారాన్ని త్యజిస్తున్నామా? పుస్తకము అన్న తర్వాత ఒక విమర్శకుడైనా వుండడము మంచిదని నా భావన.

## వాస్తు గురించి క్లుప్తంగా

పూర్వ కాలం అనగా రాజుల కాలం నుంచే వాస్తు వాడుకలో ఉంది. అయితే అప్పట్లో ఇప్పుడున్నంత సమాచార విప్లవం లేదు. కేవలం రాజులు, చక్రవర్తులు, ధనవంతులు మాత్రమే వారికి సమాచారం అందే అవకాశం ఎక్కువగా ఉన్నందువల్ల ఈ వాస్తు గురించి తెలుసుకొని పాటించడం జరిగింది. మిగిలిన జనులు ఈ అవకాశాన్ని వాడుకోలేక పోయారు. అయితే కాలగర్భంలో ఎన్నో మార్పులు సంభవించి రాజులు, రాజ్యాలు పోయాయి. ప్రజాపరిపాలనలు వచ్చాయి. దీనివల్ల ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్యం లభించింది. ఇది ఒక కారణము, తరువాత సమాచార విప్లవం వల్ల ప్రజలందరికి వాస్తు గురించి పరిచయమయింది. అసలు వాస్తు అంటే ఏమిటి ? ఇది తెలుసుకోవడానికి ముందు పంచభూతాల గురించి కాస్త మనకు అవగాహన కలగాల్సి ఉంది. ఈ పంచభూతాల గురించి తరువాత పేజీలలో తెలుసుకుందాము. ఒక స్థలము గాని ఒక నిర్మాణము గాని

వాస్తురీత్యా ఉన్నట్లయితే ఆ స్థలములోగాని, ఆ నిర్మాణములో గాని ఉన్నవారు అభివృద్ధి చెందగలరు. వాస్తుపట్టు లేని గృహము ఆ ఇంట నివసించువారికి అభివృద్ధిని కలిగించడం ఎంతో కష్టము. ఇక్కడ ముందుగా వాస్తు అనే పదానికి సరైన నిర్వచనము ఇవ్వడము చాలామందికి కష్టముగా ఉంది. ఉదాహరణకు 'కష్టము' అనే పదానికి అర్థము బాధ, నొప్పి అని చెప్పుకోవచ్చు. అలాగే వాస్తు అనే పదానికి సరైన నిర్వచనము ఇవ్వవలసి ఉంది. ఇక్కడ నావరకు నా నిర్వచనము వాస్తు అంటే **"అభివృద్ధికి అనుకూలమైన నిర్మాణము".** ఇంకొక నిర్వచనము కూడా ఇస్తున్నాను. **"మనశ్శాంతిని ప్రసాదించే నిర్మాణము".** అనగా వాస్తు రీత్యా నిర్మించిన గృహమునందలి నివసించు వారికి కలిగించే మానసిక ప్రశాంతత.

మానసిక ప్రశాంతత లేని వారికి ఎన్ని ఉన్నా ఏమీ లేనట్లే. మనస్సు ప్రశాంతంగా ఉన్నవారి కన్నా గొప్పవారెవరు ! ధనము ఎప్పటికీ మానసిక శాంతిని ఇవ్వలేకపోవచ్చు. ప్రతి ఒక్కదాన్ని ధనముతో కొనలేము. ధనముతో కొనలేనివి ఎన్నో ఉన్నాయి. ఉదా: అమ్మ ప్రేమ. తల్లి ప్రేమ అన్నిటికన్నా స్వచ్ఛమైనది. ముఖ్యంగా వాస్తు చేసే పని ఏమంటే తృప్తికరమైన జీవితాన్ని మీకు అందించే పనిని తను తీసుకుంటుంది. ఉదా: ఒక కుటుంబంలో ఒక వ్యక్తి కలెక్టర్ కావాలని ఎంతో ఆశపడి అహర్నిశలూ శ్రమించి చదువుకుంటాడు. ఇటువంటి వ్యక్తి వాస్తుశాస్త్ర రీత్యా నిర్మాణమైన ఒక గృహంలో వున్నప్పుడు అతని కోరికలు ఫలించేలా ఆ గృహం యందు గల వాస్తు అతనికి సహాయం చేసి విజయాన్ని అందించును.

ఒక వ్యాపారి పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టి స్పెక్యులేషన్‌కు సిద్ధమవుతాడు. మంచి వాస్తు పట్టుగల గృహము యందు ఈ వ్యాపారి వున్నచో అతనికి ఏ మాత్రం నష్టం రానీయక లాభం వచ్చే లాగున ఆ గృహము యందలి వాస్తు అతనికి సహకరిస్తుంది. ప్రజలకు ఇంతకంటే ఇంకేం కావాలి?

మంచి వాస్తు పట్టు గల గృహం యందు నివశించు గృహస్థులకు ఉన్నతమైన జీవితాన్ని అందించి, సంఘములో కీర్తి ప్రతిష్ఠలు లభించేలా చేసి మనశ్శాంతి జీవనాన్ని ప్రసాదిస్తుంది. అంతేగానీ వాస్తు పట్టుగల గృహం యందు నివశించు వారు మహారాజులౌతారనో లేదా ప్రెసిడెంట్ అవుతారనో చెప్పడం సరైన పద్ధతి కాదు.

కొందరు వాస్తు అనేది లేదని వాదిస్తారు. వారికి నేను సూచించేది ఒకటే. ఎలాగూ గృహం నిర్మిస్తున్నారు కదా. నిర్మించేదేదో వాస్తు శాస్త్రరీత్యా నిర్మాణం కావించండి. దీని వల్ల మీకొచ్చే నష్టం అంటూ ఏమీ ఉండదు. వాస్తు శాస్త్రరీత్యా గృహ నిర్మాణం జరిగినప్పుడు కుటుంబ సభ్యులకు మానసిక శాంతి పుష్కలంగా లభిస్తుంది. ఈ విషయాన్ని గుర్తుంచుకొని వాస్తుశాస్త్రరీత్యా నిర్మాణాలు సాగించాలని నా సలహా, విజ్ఞప్తి.

## వాస్తులో శాస్త్రీయత ఉందా?

మన భారతదేశంలో పూర్వ కాలం నుండి అనేక మూఢ నమ్మకాలు పుడుతూ, పెరుగుతూ వర్ధిల్లుతున్నాయి.ఇప్పటికీ మీరు గమనించే ఉంటారు. బయటకు వెళ్ళే సమయంలో ఇంట్లో ఎవరైనా తుమ్మితే కాసేపు కూర్చొని వెళ్ళమని పెద్దలంటూ ఉంటారు. పిల్లి ఎదురొస్తే మంచిది కాదని, బయటకు వెళ్ళు నప్పుడు భర్తను కోల్పోయిన స్త్రీ ఎదురొతే అశుభమని ఇలా రకరకాలుగా మూఢ నమ్మకాలు ప్రబలి రాజ్యాలేలుతున్నాయి.

విదేశాలలో పిల్లులను ఇంటిలోనే పెంచుకుంటూ అనేక విధాలా ముద్దుచేస్తూ సమయం గడుపు తుంటారు. కొన్ని దేశాలలో బయటకు వెళ్ళునప్పుడు పిల్లి ఎదురొతే ఎంతో శుభమని తలుస్తారు. ఇది ఆ దేశస్థుల మూఢనమ్మకాలు. మరి మనదేశ మూఢనమ్మకము సరైనదా? ఆ దేశ మూఢనమ్మకము సరైనదా! మూఢ నమ్మకము పేరే మూఢము. మూఢము అనగా ఒక అర్థము "మూర్ఖము" అని కూడా ఉంది. శాస్త్రీయత లేనిదే ఏదైననూ నమ్మకము, అపనమ్మకము, మూఢనమ్మకము కిందికే వస్తాయి. ఏవో కొన్ని ఉదాహరణలు పట్టుకొని

కొందరు చేసిన దుష్ప్రచారాలవల్ల ఎన్నో విషయాలు ఇప్పటికీ మూఢ నమ్మకాలుగా వర్ధిల్లుతున్నాయి.విద్యలేనిచోట ఇటువంటి నమ్మకాలు మూఢత్వాన్ని సంతరించుకొని మూఢనమ్మకాలుగా పాలిస్తున్నాయి. మన దేశంలో విద్యావంతులు తక్కువ. కావున మూఢనమ్మకాలు ఎక్కువగా ప్రబలి ప్రజలను అశాంతతకు గురిచేస్తున్నాయి. పెద్దలు కొన్ని విషయాలను నేరుగా తెలుపలేక ఒక నమ్మకము క్రింద చెప్పడంతో ఆ విషయాన్ని ఆచరించడం జరుగుతూ వస్తూంది. ఉదాహరణకు ఉదయం లేవంగానే కుడిచేతి ప్రక్కగా లేవమని ఇప్పటికీ ఇళ్ళలోని పెద్దలు చెప్పడం మీరు గమనించే ఉంటారు. మరి ఇది నమ్మకము అనుకోవాలా ? మూఢ నమ్మకము అనుకోవాలా?మరి దీనికి శాస్త్రీయత ఉందా లేదా ? శాస్త్రీయత ఉన్నప్పుడు తప్పనిసరిగా ఆచరించవలసినదే. ఎడం పక్కగా లేస్తే గుండెకు బరువు అవుతుంది. దీనివల్ల మానవ శరీరానికి ప్రమాదం.ఈ విధానంలో చెప్పితే త్వరగా అర్థంచేసుకుని సహకరించరని,ఆరోగ్యాలు సరిగా చూసుకోరని ఓనమ్మకంగా చెప్పితే అదే మూఢ నమ్మకము కింద మార్పు చెంది పాటిస్తారని తలచినారు పెద్దలు.ఇటువంటివే ఎన్నోవిషయాలు చెప్పుకోవచ్చు.పూర్వ కాలంలో ఇప్పటిలా అనుకూలతలు లేవు. వైద్యులు లభించరు. సమాచారం సకాలములో అందించుకోవడానికి చాలా కష్టము. కావున కొన్ని పద్ధతులుపాటిస్తూ వారు ఆ కాలరీతిగా సుఖజీవనాన్ని గడపాలని భావించి కొన్నిశాస్త్రీయమైన పద్ధతులను నమ్మకాల కింద మార్చి అనుసరించేట్లు చేశారు.

ఆ కాలానికి వారి ఆలోచన విధానం సరైనదే. ఈ కాలంలో ఆ నమ్మకాలన్నింటిని పాటించాల్సిన అవసరం లేదు.

ఉదాహరణకు బయటకు వెళ్ళునప్పుడు, ఇతర ప్రాంతాలకు వెళ్ళునప్పుడు ఇంట్లో ఎవరైనా తుమ్మితే కాసేపు కూర్చోమని చెప్పేవారు. ఆనాడు ఆరోగ్యాలు సరిగా లేకపోతే అనారోగ్య పీడితులకు వైద్యమందించాలంటే బహు కష్టమైనది కావున, సహజముగా తుమ్మువారు అనారోగ్యముతో ఉంటారు కాబట్టి వారి శ్రేయస్సును కోరుతూ ఈ ఏర్పాటు (నమ్మకాన్ని) చేయడం జరిగి ఉండవచ్చు. ఆనాడు యాంటిబయాటిక్స్ అనగా రోగక్రిములను నాశనం చేయు మందు అంత శక్తి కలిగి ఉన్నవి అందరికీ అందుబాటులో ఉండేవి కావు. కావున ప్రతి ఒక్క విషయంలో వారు ఆరోగ్యపరంగా అందరూ బాగుండాలనే ఉద్దేశ్యంతో ఎన్నో నమ్మకాలను ప్రవేశపెట్టారు. మరి ఈనాడు వీధి వీధికి మందుల దుకాణాలలో యాంటిబయాటిక్స్ లభిస్తున్నాయి. కావున ఆనాటి నమ్మకాలను అన్నింటిని ఈనాడు అంత తీక్షణతతో చూడాల్సిన అవసరం లేదు.

మీరు ఒకసారి ఇతర ప్రాంతానికి వెళ్లునప్పుడు పిల్లి ఎదురైతే అలాగే వెళ్ళండి. ఈ విషయం గురించి కాస్త కూడా ఆలోచన చేయవద్దు. మీకు మీ పనులు అవుతున్నాయో లేదో అనే విషయం గమనించండి. పది సార్లు పిల్లి ఎదురైనప్పుడు మీ పనులు జరుగక పోతే ఈ నమ్మకాన్ని శాస్త్రీయముగా తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఇదే శాస్త్రీయమైతే పైన చెప్పినది జరగడం నిజమైతే ప్రభుత్వం వారే ఈ విషయంగా ప్రజలకు అవగాహన కలిగించేవారు.

సమాజంలో ఇంకొక నమ్మకము కూడా ప్రబలి వర్ధిల్లుతున్నది. అదే ముగ్గురు వెళ్ళడం. ముగ్గురు వెళ్ళితే పనులు కావా ! దీనికి ఏ విధమైన శాస్త్రీయత ఉంది ? హిందూ ధర్మ శాస్త్రాల ప్రకారం 3 సంఖ్యను త్రిమూర్తుల క్రింద తీసుకుంటారు. మరి త్రిమూర్తులంటే మహాశక్తిమంతులు. మహా విష్ణువు, పరమేశ్వరుడు, బ్రహ్మదేవుడు. కలసిన వారే త్రిమూర్తులు కదా. మరి ఎందుకు ముగ్గురు వెళ్ళితే పనులు కావు అంటారు ? పూర్వ కాలంలో ఎవరికో ఒకరికి కొన్నిసార్లు ముగ్గురు వెళ్ళినప్పుడు పనులు జరుగకపోయి ఉండవచ్చు. ఈ విషయాన్ని ఇతరులకు తెలిపి ఉండవచ్చు. ముగ్గురు వెళ్ళితే పని జరుగదు అని, సరి సంఖ్యలో వెళ్ళింటే పని జరిగిందని తెలిపి ఉండవచ్చు. ఇంకేం బడబాగ్నిలా ఈ నమ్మకము ప్రబలి అందరికీ తగులుకు చచ్చింది. ఇదే నిజమైతే రోడ్లమీద అంతనూ ముగ్గురు వెళ్ళవద్దని పోస్టర్లు ఉండవా ! దీనికి ఏ మాత్రమైనా శాస్త్రీయత ఉందా

? శాస్త్రీయత లేనప్పుడు, నిరూపించలేనప్పుడు అది శాస్త్రీయత కిందకు రాదు. శాస్త్రీయత కిందకు రానప్పుడు పదిమందికీ బలంగా తెలపడానికి వీలుకాదు. ఆచరించమని చెప్పడానికి వాదులాడుకోవలసి వస్తుంది.

ఇప్పుడు వాస్తు ఓ మూఢనమ్మకమా లేక శాస్త్రీయమా ? ఈ విషయంగా మనం కాస్త సంభాషించుకుందాము. కాసేపు వాస్తు ఓ మూఢ నమ్మకము కింద తీసుకుందాము. ఇదే విషయంగా ఒక పదివేల మందితో మాట్లాడి చూడండి. ఒకవేళ ఎక్కువ శాతం మూఢ నమ్మకం కిందనే వస్తే వాస్తు ఓ మూఢ నమ్మకం అనే విషయానికి కాస్త బలం పెరిగినట్లే. ఈనాడు ఏ నిర్మాణము తీసుకున్నా వాస్తురీత్యా నిర్మించుకుంటున్నారు. కాస్త ఆగండి, మీ అనుమానం నాకు అర్థమైంది. మరి వాస్తు శాస్త్రీయమైనప్పుడు మరి ప్రభుత్వం ఎందుకు ఈ విషయమై ప్రజలకు సిఫార్సు చేయలేకపోతోంది. ప్రభుత్వంలోని భాగమైన చాలా మంది ప్రభుత్వాధికారులు తమ స్వంత ఇళ్ళకు వేలకు వేలు పోసి వాస్తు సిద్ధాంతులను పిలిపించుకొని తమ నిర్మాణాలను, గృహాలను సరిచేయించుకుంటున్నారు. అదే ప్రభుత్వభవనాల విషయం వచ్చేటప్పటికి శనగలు తిని చేయి కడుక్కునే విధానంగా పట్టీపట్టనట్లుగా, అంటీ అంటనట్లుగా దూరదూరంగా ఉంటారు.

అందుకే ఈనాడు ఎన్నో ప్రభుత్వ శాఖలు ప్రజలను మెప్పించలేక పోతున్నాయి. సరైన న్యాయం చేయలేక పోతున్నాయి. అవినీతి రాజ్యం ఏలుతోంది. లంచ గొండితనం ప్రబలిపోతోంది. కొందరు శాఖాధిపతులు ఆర్థికంగా బలుస్తు న్నారు. అదేప్రభుత్వ శాఖలు నాశనమవుతున్నాయి, చెడ్డపేరు తెచ్చుకుంటున్నాయి. ఉదాహరణకు చెప్పుకుంటే చాలా ప్రభుత్వ శాఖలు ఉన్నాయి. అయితే బహిరంగంగా బయటకు కాగితంమీద తెలుపుకోలేని దుస్థితిలో ఉన్నాము. నాకే కొన్ని ఉదా హరణలు జరిగినాయి. పెద్ద పెద్ద అధికారులు తమ ఇళ్ళకు వాస్తు చూపించు కున్నారు. సహజమైన దేశభక్తి దృష్ట్యా మీ ఆఫీసులకు కూడా వాస్తు చూస్తానని తెలిపినాను. ఎందరో విసుక్కున్నారు. కొద్ది రోజులుంటాం తరువాత వెళ్ళిపోతాము. ఈ ఆఫీసుల గురించి మాకెందుకు అని అన్నవారున్నారు.

వాస్తురీత్యా మనదేశాన్ని పరిశీలన చేస్తే అప్పులు మనలను అంత త్వరగా వదలవు. రాజకీయాలు భ్రష్టుపడతాయి. నాయకులు అనేక నిందలు మోస్తారు. సంస్కృతి దెబ్బ తింటుంది. మత కలహాలు ప్రబలుతాయి. ప్రజలకు నాయకులపై విశ్వాసం సన్నగిల్లే అవకాశం ఎక్కువ. అనేక రీతులుగా ప్రకృతి విలయాలు సంభవించే అవకాశాలు మెండు. అతివృష్టి, అనావృష్టి ఎక్కువగా గోచరిస్తాయి. ఆర్థికంగా లేచి నిలబడాలనుకున్నంతలోనే కిందపడే అవకాశాలు ఎక్కువ. ప్రస్తుతం మన దేశ పరిస్థితి ఏమిటి ? పైన చెప్పుకున్న వాటిలో కొన్నైనా జరిగాయో లేదో మీ ఆలోచనకే వదిలివేస్తున్నాను.

వాస్తు నిరూపింపబడలేకపోయినట్లయితే ఇంతమంది ఎందుకు పాటిస్తారు. దేశ విదేశాలలో ఎందుకు పాటిస్తున్నారు. వాస్తు పాటించిన ప్రైవేటు సంస్థలు ఎంత అభివృద్ధిని సాధించాయో మీ అందరికీ ఎరుకే. ప్రత్యేకించి నాద్వారా మీరు తెలుసుకోవలసిన అవసరం లేకపోవచ్చు. మన దేశమే కాదు, ఎన్నో విషయాలను వాస్తు పరంగా పరిశీలన చేస్తే ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. ఉత్తరంలో బరువులు ఉండడం మంచిది కాదు. ఆర్థిక పతనానికి ఇదొక ముఖ్యకారణం నైఋతిలో బరువులు అనేక విధాలా శుభములు కలిగిస్తాయి. మనదేశానికి హిమాలయాలు ఉత్తరంలో ఉండడం, ఈ హిమాలయాలే చైనాకు నైఋతి కావడం, చూశారా విచిత్రం ! ఎన్నింటిలోనో మా అంత గొప్పవాళ్ళు లేరు అనే అమెరికా వాళ్ళను సైతం చైనీయులు వారి తెలివి తేటల ద్వారా కనిపెట్టిన కొత్త వస్తువుల ద్వారా రాత్రిళ్ళు నిద్దర్లు లేకుండా చేస్తున్నారు.

భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత కూడా లేని జపాన్ దేశస్థులు ఈనాడు ఎంత అభివృద్ధి చెందారో మనందరికీ ఎరుకైన విషయమే. ప్రపంచాన్ని సాంకేతిక నైపుణ్యంతో ఆశ్చర్యచకితుల్ని చేస్తున్నారు. సూర్యుడు ఉదయించిన తక్షణము మొదటిగా సూర్య కిరణాలు జపాన్ దేశం మీద పడుతున్నాయి. ఆ తరువాత

అవి ప్రసారమవుతూ మిగతా దేశాల మీద ప్రసరిస్తున్నాయి. ఏ స్థలం మీద అయితే మొదటిగా సూర్య కిరణాలు పడతాయో అక్కడ అభివృద్ధి తథ్యం. కావుననే ఈశాన్య భాగం గృహస్థులు ఇతరుల కన్ననూ అభివృద్ధి స్థానంలో ఉంటారు. సూర్య కిరణాలు మొదటిగా ఈశాన్యం భాగం పైననే పడతాయి. అంతవరకూ ఎందుకు కొన్ని వేల సంవత్సరాల క్రితం నుండే మన భారతీయులు సూర్యుడు ఉదయించక పూర్వమే సూర్య నమస్కారాలు చేసుకుంటూ సూర్య భగవానుని తొలి కిరణం పడిన తక్షణం అర్ఘ్యం వదులుతూ కొలుస్తున్నారు. శాస్త్రీయంగా సూర్య భగవానుని ఉషా కిరణాలు చాలా శుభకరమని శాస్త్రజ్ఞులు తెలిపారు. ఇతరుల కన్నా సూర్య నమస్కారాలు చేసిన వారు ఎక్కువ జ్ఞానమును కలిగి ఉండడం మనం గమనిస్తూనే ఉన్నాము. విద్యలో వీరు అధిపతులు అవుతున్నారు. సూర్య కిరణాల గురించి ఇంకొక ఉదాహరణ కూడా. పాలు తాగే పిల్లలను సూర్యోదయాత్ సూర్య కిరణాలు వారిపై పడేలాగ పెద్దలు పిల్లలను బయటకు తీసుకువచ్చి ఎత్తుకొని కాసేపు అయ్యాక లోనికి వెళ్తారు. కారణం సూర్య కిరణాల శక్తిని పిల్లలకు అందించాలని.

కావుననే ఈశాన్య భాగంకు ఇంత విలువిస్తూ ఉన్నాము. ఈశాన్యములో ఎక్కువ భాగం ఖాళీ ఉంటే సూర్య కిరణాలు బాగా పడతాయి. వారికి అభివృద్ధి కూడా ఎక్కువగా ఉంటుంది. ఏ వీధి గృహం వారైనా ఈశాన్య విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. ఇప్పుడు ఈశాన్య విషయం శాస్త్రీయంగా ఋజువైనది. ఇక మిగిలిన ద్వారములు, ఎత్తు పల్లాలు, బరువులు, పల్లములు అన్నిటికీ శాస్త్రీయత ఉంది. వాటి గురించి వ్రాస్తూ పోతే ఈ పుస్తకం సరిపోదు. అందుకే తక్కువ ఉదాహరణలతో ఎక్కువ అర్థం వచ్చేలాగ శాస్త్రీయతను తెలపడమైనది.

## వాస్తు శాస్త్ర పురాణము

పూర్వ కాలంలో అంధకాసురడనే రాక్షసుడు ముల్లోకాల వాసులను ముప్పు తిప్పలు పెట్టుచుండెను. అప్పుడు లోక సంరక్షణార్థం పరమేశ్వరుడు ఆ రాక్షసునితో యుద్ధం చేశాడు. ఆ సమయంలో శివుని లలాటం నుండి రాలిన ఒక చెమట బిందువు భూమిపై పడి దాని నుండి భయంకరమైన కరాళవదనంతో ఒక గొప్ప భూతం ఉద్భవించి క్రమ క్రమంగా భూమి, ఆకాశాలను ఆవరించసాగింది. ఆ మహాభూతాన్ని చూసిన ఇంద్రాది దేవతలు భయభ్రాంతులయ్యారు. బ్రహ్మదేవుని శరణువేడారు. సర్వలోక పితామహుడు అయిన బ్రహ్మ, దేవతలను ఊరడించి 'ఆ భూతమును అధోముఖంగా భూమి యందు పడవేసే విధానం చెప్పాడు. బ్రహ్మదేవుని ఆనతి ప్రకారం దేవతలందరూ ఏకమై ఆ భూతమును పట్టి అధోముఖంగా క్రిందకు పడవేశారు. ఆ భూతం భూమిపై ఈశాన్య కోణమున శిరస్సు, నైఋతి కోణమున పాదములు, వాయువ్య, ఆగ్నేయ కోణాలందు బాహువులు వుండునట్లు అధోముఖంగా భూమిపై పడింది. అది తిరిగి లేవకుండా దేవతలు దానిపై ఈ విధంగా కూర్చున్నారు.

| | | |
|---|---|---|
| శిరస్సున | – | శిఖి (ఈశ) |
| దక్షిణ నేత్రమున | – | పర్జన్య |
| వామనేత్రమున | – | దితి |
| దక్షిణ శోత్రమున | – | జయంత |
| వామ శోత్రమున | – | జయంత |
| ఉరస్సున (వక్షమున) | – | ఇంద్ర, అపవత్స, అప, సర్ప |
| దక్షిణ స్తనము | – | అర్యమా |
| వామ స్తనమున | – | పృథ్వీధర |
| దక్షిణ భుజమున | – | ఆదిత్య |

| | | |
|---|---|---|
| వామ భుజమున | - | సోమ |
| దక్షిణ బాహువున | - | సత్య, భృశ, ఆకాశ, అగ్ని, పూషా |
| వామ బాహువున | - | పాప యక్ష, రోగ, నాగ, ముఖ్య, భల్లాట |
| దక్షిణ పార్శ్వకామున | - | వితధి, గృహక్షత |
| వామ పార్శ్వకామున | - | అసుర, శేష |
| ఉదరమున | - | వివస్వాన్, మిత్ర |
| దక్షిణ ఊరువున | - | యమ |
| వామ ఊరువున | - | వరుణ |
| గుహ్యమున | - | ఇంద్ర జయ |
| దక్షిణ జంఘమున | - | గంధర్వ |
| వామ జంఘమున | - | పుష్పదంత |
| దక్షిణ జానువున | - | భృంగరాజ |
| వామ జానువున | - | సుగ్రీవ |
| దక్షిణ స్ఫిచి | - | మృగబు |
| వామ స్ఫిచి | - | దౌవారిక |
| పాదముల యందు | - | పితృగణము |

ఇంతమంది దేవతల తేజస్సముదాయంతో దేదీప్యమానంగా వెలుగొందుతున్న ఆ భూతాకార అద్భుతాన్ని తిలకించిన బ్రహ్మదేవుడు దాన్నే 'వాస్తు పురుషుడు' గా సృష్టిగావించాడు.

భాద్రపద బహుళ తదియ, మంగళవారం, కృత్తికా నక్షత్రము, వ్యతీపాత యోగము, భద్రనా కరణము గుళకతో కూడిన కాలంలో ఆ వాస్తు పురుషుడు జన్మించాడు. ఏ అపకారం చేయని నాపై అధిష్ఠించి ఈ దేవతలు పీడించుచున్నారు. వీరి నుండి నన్ను కాపాడమని వాస్తు పురుషుడు బ్రహ్మదేవుణ్ణి వేడుకున్నాడు.

అప్పుడు బ్రహ్మదేవుడు సంతోషించి "వాస్తుపురుషా ! గృహములు నిర్మించునప్పుడు, త్రివిధమయిన గృహ ప్రవేశ సమయములందు, గ్రామ, నగర, పట్టణ, దుర్గ, దేవాలయ, జలాశయ, ఉద్యానవన నిర్మాణ సమయములందు ముందుగా నిన్నే పూజిస్తారు. అలా పూజించని వారికి దరిద్రముతో పాటు అడుగడుగునా విఘ్నములు చివరకు మృత్యువు కూడా సంభవించు" నని వాస్తు పురుషునికి వరమిచ్చాడు.

అంతేగాక వాస్తు పురుషుని పై అష్టదిక్కులలో వున్న దేవతలు తృప్తి పొందు విధంగా ఆయా స్థలాలలో నివసించే దేవతలు వారి వారి విధులు నిర్వహించుట వలన గృహస్థులకు సర్వ సుఖములు, సత్ఫలితాలు కలుగునట్లు ఆశీర్వదించాడు.

బ్రహ్మదేవుని ఆశీస్సుల ప్రకారము : ఈశాన్యమున - ఈశ్వరుడు (ఈశ), ఆగ్నేయమున - అగ్ని, నైఋతిన - నిరృతి, వాయువ్యమున - వాయువు, తూర్పున - ఆదిత్యుడు, దక్షిణమున - యముడు, పశ్చిమమున - వరుణుడు, ఉత్తరమున - కుబేరుడు. అష్ట దిక్కులలో అధిష్ఠించిన ఈ దేవతలు తృప్తి చెందే విధంగా నిర్మణక్రమం ఉంటే ఆ గృహంలో నివసించే వాళ్ళు సర్వసుఖ సంపదలను పొందుతారు. ఇదీ వాస్తు - పురాణం.

ఈశాన్యములో పూజలు, పవిత్ర కార్యములు, ఆగ్నేయమున అగ్నిదేవునికి సంబంధించిన వంటావార్పు, నైఋతిన ఆయుధ సామగ్రి, వాయువ్యమున స్వతంత్ర్యా భిలాష చిహ్నములు, తూర్పున ఆదిత్యునికి ప్రీతికరమైన పనులు, యమస్థానమైన దక్షిణము శిరస్సు ఉంచి నిద్రించుట, కుబేర స్థానమైన ఉత్తరాన్ని దర్శిస్తూ మేలుకొనుట, వరుణ స్థానమైన పశ్చిమాన పాడిపశువులను పెంచుట మొదలైన విధులు ఆయా దిక్కుల్లో ఉన్న దేవతలకు తృప్తిని

కలిగిస్తాయి. ఈ సారాంశాన్ని 'వాస్తుశాస్త్రం' నియమాలు మనకు వెళ్ళడిస్తాయి.

గృహనిర్మాణాలు చాలా రకాలు. వీటిలో మనుష్యోపయుక్తములు, పశువులకు సంబంధించిన నిర్మాణాలు, పక్షులకు సంబంధించిన నిర్మాణాలు, దేవతలకు సంబంధించిన నిర్మాణాలు ఇలాగ అనేక విధాలుగా ఉన్నాయి. వాస్తు శాస్త్ర కర్తలు నిర్మాణాలను ముఖ్యంగా 4 భాగాలుగా విభజించారు. 1) సాధారణ మనుష్య నివాసములు 2) ప్రభు నిర్మాణములు 3) దేవతా నిర్మాణములు 4) సర్వ సాధారణ ప్రజోపయోగ నిర్మాణాలు. సామాన్యంగా ప్రతి గృహస్థులకు అవసరమైన సదుపాయములను గురించి మార్పులతో నిర్మాణాలు చెప్పబడియున్నవి.

## వాస్తు ఎవరికి పని చేస్తుంది!

సూర్యకిరణాలు ఎవరి మీద పడతాయి, ఎవరి మీద పడవు? పై ప్రశ్నకు ఇది సరైన సమాధానం. వీరని, వారని, ధనవంతులని, బీదలని, భారతీయులని, విదేశీయులని, మంచివారని, చెడ్డవారని, పిల్లలని, పెద్దలని, ఆడవారని, మగవారని ఇలాంటి భేదభావాలు వాస్తుకు లేవు. ఇది నిరూపించ బడిన ఒక శాస్త్రం. అందుకే విశ్వజననీయమైనది. ఎందరికో ప్రీతికరమైనది. ఎక్కువ జనులచే పాటింపబడుచున్నది. వేనవేల రెట్లుగా కీర్తింపబడుచున్నది. వాస్తుకు ఎవరిపై పనిచేయాలి, ఎవరిపై పని చేయకూడదు అనే జ్ఞానం లేదు. నీడ ఎలా అయితే మనిషిని అంటిపెట్టుకొని ఉంటుందో అలాగే వాస్తు కూడా నిర్మాణాలను అంటిపెట్టుకొని ఉంటుంది. అయితే ఇక్కడ ఒక విషయం కాస్త ఆలోచించవలసి ఉంటుంది. అదియే సమయము. కొన్ని ప్రదేశాలలో త్వరగా ప్రభావం చూపిస్తుంది. కొన్ని ప్రాంతాలలో కాస్త ఆలస్యంగా ప్రభావం చూపిస్తుంది. ఇది పరిసర వాస్తుపై ఆధారపడి ఉంటుంది. పరిసరాల వాస్తు అంటే ఏమిటి? ఈ విషయం గురించి ముందు పేజీలలో తెలుసుకుందాం. వాస్తు అనేది మనిషి కాదు. మనస్సు అనేది అసలుకు లేదు. ఇది కంటికి కనిపించదు, గాలిలాగా. కంటికి కనిపించని గాలి లేదు అని అంటే, వాస్తు కూడా లేనట్లే. కనిపించ నంత మాత్రాన లేదు అనుకోవడం సరైన విధానం కాదు. వాస్తు ప్రభావం ప్రతి నిర్మాణం మీద అందులో నివశించువారి మీద తప్పకుండా ఉంటుంది. మనిషి రోగానికి వైద్యుడెలాగో స్థల రోగానికి వాస్తు అలాగ.

## పంచభూతాలు - వివరణ

పంచభూతాలు అనగా ఐదు శక్తుల కలయిక. ఐదు శక్తులు అంటే ఏమిటి? 1. గాలి (వాయువు), 2. నీరు, 3. భూమి (పృథ్వి), 4. ఆకాశము (గగనతలము), 5. అగ్ని.

**1. గాలి (వాయువు) గురించి :-** ఒక్క నిముషం ఐనా గాలిలేని జీవితాన్ని ఊహించగలమా? గాలి అంటే ప్రాణవాయువు. ఈ వాయువు లేనిదే మన జీవితం సాగడం అసాధ్యం. ఏ ప్రాణి కూడా గాలి పీల్చకుండా బ్రతకజాలదు. సముద్రం అడుగున కొన్ని చేపలు గాలి పీల్చకుండానే బ్రతుకుతాయని గాలి పీల్చని జీవులు ప్రపంచంలో ఉన్నాయని కొందరు శాస్త్రజ్ఞులు ముందుగా తెలుసుకొని విజయకేతనం ఎగురవేశారు. అయితే పరిశోధనలు జరుగగా నీటియందలి ప్రాణవాయువును పీల్చుకొని చేపలు బ్రతుకుతున్నాయని తరువాత తెలుసుకున్నారు. ఇక వారికి నోట మాట రాలేదు. ఒక్కటి మాత్రం సత్యం. ప్రాణవాయువు లేనిదే ఏ ప్రాణి కూడా బ్రతుకజాలదు. గాలికి అంతటి శక్తి ఉంది. ఈ గాలి వీచే విధానమును ఓ పద్ధతి ప్రకారముగా కట్టడి చేసుకుంటూ ఇంటిలోనికి వచ్చే విధంగా జరిగిన ఏర్పాటునే వాస్తులో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఒక భాగం. అందుకే ఈశాన్య భాగములో వాకిలి (ద్వారము) ఏర్పాటు చేసుకుంటాం. ఈశాన్య భాగం ద్వారా గృహంలోపలికి వచ్చే గాలి మంచి ఆరోగ్యాన్ని కలుగుజేస్తుంది. తూర్పు, ఉత్తరములలో కూడా వాకిళ్ళు (ద్వారములు), కిటికీలు ఉంచడం దీనిలో ఒక భాగమే.

**2. ఇక నీటి గురించి :-** నీరు ప్రాణం, త్రాగడానికి, ఆహారం చేసుకోవడానికి, శుభ్రపరచుకోవడానికి, ఇతరత్రా విషయాలకు నీరు మనకు తప్పనిసరిగా అందుబాటులో ఉండవలసినదే. హైడ్రోజన్, ఆక్సిజన్ కలయికయే నీరు. ఆక్సిజన్ కాస్త తక్కువగా, హైడ్రోజన్ ఎక్కువగా కలిసి అనగా ఆక్సిజన్ 1 పాళ్ళు హైడ్రోజన్ 2 పాళ్ళు కలయికయే నీరు. ఈ నీటి పారుదల, గృహం నందు ఈ నీరు లభించే స్థానాన్ని నిర్ణయించడం వాస్తులో ఓ భాగం. ఉదాహరణకు ఈశాన్య భాగంలో బావి.

**3. భూమి గురించి తెలుసుకుందాం :-** భూమి పుట్టి ఎన్ని సంవత్సారా లయ్యింది ? భూమికి పుట్టుక, చావు అనేవి ఉన్నాయా ? శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారం దాదాపుగా 400 కోట్ల సంవత్సరాల పైబడి భూమి ఏర్పడినదని అంచనా వేశారు. సూర్య గ్రహం తరువాత మూడవ గ్రహమే భూమి. ఒక పెద్ద అయస్కాంత క్షేత్రమే భూమి అని చెప్పుకోవచ్చు. అయస్కాంత క్షేత్రము అన్న తరువాత రెండు ధృవములు తప్పనిసరి. ఒకటి ఉత్తరము ఇంకొకటి దక్షిణము. అయస్కాంతంలోని ఒక భాగము తప్పని సరిగా ఉత్తరాన్ని చూపిస్తుంది. మిగిలిన భాగము గతిలేక దక్షిణ భాగాన్ని చూపిస్తుంది, చూపించి తీరాలి.మీఅనుమానం నివృత్తి చేసుకోవా లంటే ఒక అయస్కాంతాన్ని దారానికి కట్టి ఒక చెక్కకు వేలాడదీసి చూడండి. తప్పనిసరిగా ఉత్తర దక్షిణాలుగానే అయస్కాంతం తిరుగుతుంది. ఉత్తర భాగానికి ఒక గుర్తు వేసుకోండి. తిరిగి అయస్కాంతాన్నితిప్పి ప్రయత్నంచేయండి. తిరగగా తిరగగా కాసేపు అయిన తరువాత అయస్కాంతం ఆగుతుంది. అప్పుడు మీరు పెట్టిన గుర్తు భాగం ఉత్తరానికే ఉంటుంది. దీని వల్లనే ఉత్తర దిక్కుగా తల పెట్టి నిద్రించవద్దని పెద్దలు, శాస్త్రజ్ఞులు, డాక్టర్లు చెప్పడం మీరు వినే ఉంటారు. **వాస్తులో భూమి పాత్ర :-** ఒక్క మాటలో చెప్పాలంటే భూమి లేనిదే వాస్తు ఎక్కడిది? భూమిలేకుండా వాస్తు అనేది లేదు. ఒకవేళ ఉందని ఎవరైనా చెప్పినా అది పూర్తిగా అబద్ధం.అందుకే తిరిగే వాహనాలకు, రైళ్ళు, విమానాలకు, ఓడలకు వాస్తు లేదు. సంచరించే ఏ వాహనానికీ వాస్తు లేదు. అనగా వాస్తురీత్యా ఒక బస్సును (ఏ వాహనాన్నైనా) తయారుచేసుకోలేము. ఈ విషయం మీకు చెప్పుతుండగా నాకు ఒక మాట గుర్తొస్తున్నది. బీదర్‌లోని ఒక పెద్ద మనిషి నాకు ఫోన్ చేసి సిద్ధాంతి గారు బస్సుకు బాడీ కట్టించుకుంటున్నాను, (సీట్లు, టాపు) దయచేసి వాస్తురీత్యా ఎలా నిర్మించుకోవాలో ప్లాను ఇవ్వగలరా అని అడగడం జరిగింది. నేను ఎంత మొత్తుకు చెప్పినా నీకు వాస్తు చూడడం సరిగా రాదని, ఇంకొక వాస్తు సిద్ధాంతి ద్వారా బస్సుకు వాస్తు చూపించుకుంటానని, బోడి నీవు ఒక్కడేనా కర్ణాటకలో వాస్తు సిద్ధాంతివని ఫోను పెట్టేయడం జరిగింది. ఇదే పెద్దమనిషి 15 రోజుల తరువాత నాకు తిరిగి ఫోన్ చేసి వాస్తురీత్యా బస్సు నిర్మాణం జరిగింది, నీకన్నా ఎందరో వాస్తు సిద్ధాంతులు కర్ణాటకలో ఉన్నారని తెలిపినాడు. అందుకు ప్రతిగా ఆ బస్సుకు వాస్తు ప్లాను ఇచ్చిన వాస్తు శాస్త్రజ్ఞుడిని పరిచయంచేస్తే దండేసి దండం పెట్టుకుంటానని నేను సవినయంగా విన్నవించు కోవడం జరిగింది. ఒంటికాలి కొంగ మూర్ఖుడంటే ఏదో పూర్వకాలంలోనే ఉన్నారని అనుకొనింటిని. ఈ కాలంలో కూడా ఒంటికాలి కొంగ మూర్ఖులు సంచరించడం, అప్పుడప్పుడు ఇలా వాస్తు శాస్త్రజ్ఞులను నిద్దర్ల లేకుండా మెదడులు కొరుక్కుతినడం, పిచ్చాసుపత్రుల అడ్రసులు దగ్గర పెట్టుకొనేట్లు చేయడం వీరి గొప్పతనం. అయితే ఓ బాధాకరమైన విషయం ఏమిటంటే ఇటువంటి అమాయకులను మోసగించి ధనాన్ని సంపాదించుకొనే వాస్తుశాస్త్రజ్ఞులు ఉన్నారంటే నమ్మబుద్ధి కావడం లేదు. కాబట్టి చదువరులు నిజాయితీ విజ్ఞత పద్ధతులకు కట్టుబడిన మంచి పేరు, గొప్ప అనుభవం గడించిన వాస్తు శాస్త్రవేత్త చేత మాత్రమే మీ గృహాన్ని పరిశీలింప చేయించుకోవాలి.

**4.ఆకాశము :-** ఈ సృష్టికి మొత్తం ఆకాశమే సాక్షీభూతము. ఆకాశము క్రిందనే సమస్తమూ ఉన్నాయి. నవగ్రహాలు, ఇతర పాలపుంతలు, అనేక లక్షల కోట్ల నక్షత్రాలు దాగి ఉన్నాయి. ఆకాశము దైవరూపమే. మహాశక్తికి ప్రత్యక్ష సాక్ష్యము. పంచ భూతాలలో ఓ ప్రాముఖ్యత కలిగిన భాగమే ఆకాశము. వాస్తులో ఆకాశ ప్రాముఖ్యత. ఒక్క మాటలో చెప్పాలంటే భూమి లేనిదే వాస్తు లేదు. ఈ భూమి ఉండేదే ఆకాశం క్రింద.

**5.అగ్ని గురించి :-** సూర్యుడు, నిప్పు, తేజము, వెలుగు అని అగ్ని గురించి వివిధ విధాలుగా విశదీకరించుకోవచ్చు. సూర్యుడు లేనిదే మనం లేము. ఋతువులు ఉండవు, వర్షాలు ఉండవు. వేడి ఉండదు. అతి శీతలమై ప్రాణి అనేది ఉండదు. అన్నిటికన్నా ముఖ్యం వెలుగు అసలుకే ఉండదు. వెలుగు లేనిది, నిప్పు లేనిది ఏం బ్రతుకు ? మన కంటికి కనిపించే దైవంలో ఓ భాగం ఈ అగ్ని. హిందూసంప్రదాయం ప్రకారం పెళ్ళైనవారిచే తప్పనిసరిగా అగ్నిచుట్టూ ప్రదక్షిణం చేయిస్తారు. పంచభూతాలలో ఓ ప్రముఖమైనస్థానాన్ని ఈ అగ్ని ఆక్రమించుకొని ఉంది. అగ్నివల్ల మంచి జరుగు తుంది, చెడూ జరుగుతుంది. మనం వాడుకునే విధానం బట్టి ఈ మార్పులు ఉంటాయి.చలికాలంలో చల్లగా ఉంటుందని నిప్పురాజేసుకుని వేడిని పొందుతాము. ఇంకాస్త వేడి కావాలంటే నిప్పును ఇంకొంచెం ఎక్కువగా వెలిగించుకుంటాము. అంతేగాని నిప్పు మీద కూర్చోముకదా! వాస్తులో అగ్నికి ప్రాముఖ్యత. గృహములో అగ్నికి ఆగ్నేయ భాగాన్ని కేటాయించడం జరిగినది. ఆగ్నేయ భాగంలో అగ్ని ఉన్నప్పుడు ఆ ఇంట ఆరోగ్యం బాగుండి తిన్నది చక్కగా అరిగి మనసు కులాసాగా ఉంటుంది. ఇదే ఆగ్నేయ భాగం చెడితే ఇంట స్త్రీలపైన, సంతానంలోని ఓ సంఖ్యపైన ప్రభావాన్ని చూపిస్తుంది. హోం మినిష్టర్ బాగోలేకపోతే మన బ్రతుకు గోవిందా! మన హోం మినిష్టర్, మన ఇంటి స్త్రీలే కదా! ఎక్కడ చెడినా ఇంట చెడకూడదు. బయట ఎన్ని వ్యవహారాలున్నా ఇంట మాత్రం మనఃప్రశాంతత ఉండవలసినదే. మనశ్శాంతి లేనివారు ఏం సాధించ గలరు? కోటీశ్వరులైనా బికారులకిందే లెక్క. చిన్నపని విషయంలో కూడా మనశ్శాంతి లేనివారు చాలా పొరపాట్లు చేస్తారు. అదే మనశ్శాంతి వున్నవారు పెద్దపనులనైనా అవలీలగా చేసుకోగలరు. ఈ విషయాలు మీ అనుభవంలో కూడా గమనించేవుంటారు. ఇక ఇంతకుమించి ఎక్కువగా పంచభూతాల గురించి తెలుసుకోవాలను కోవడం విషయరీత్యా అవసరంలేదని నా భావన. మీరు ఈ పంచభూతాల గురించి చదివారుగా! దైవ శక్తులలోని ఒక భాగాన్ని మీరు తెలుసుకున్నట్లే. మీకు శుభమగుగాక.

*e-book* కొని రచయితను ప్రోత్సహిస్తున్నందుకు మీకు ధన్యవాదములు. వాస్తు శాస్త్రము నేడు ప్రజా బాహుళ్యము పొందినది. భారతదేశంలో అత్యధికంగా వాస్తు శాస్త్రమును పాటించువారు మన తెలుగువారు కావడం మన అదృష్టం. *e-book* లు మాత్రం తెలుగులో మొట్టమొదటిగా *www.subhavaastu.com* నుండి వెలువడటం అత్యంత ఆనందకరమైన విషయం. విదేశాలలో నివసించు మన తెలుగువారి కోసం ప్రత్యేకంగా తయారుచేసినవి ఈ *e-books*. మన తెలుగువారందరిని దృష్టిలో ఉంచుకొని అత్యంత తక్కువ ధరకు ఈ *e-books* ను ఉంచడమైనది. *e-books* ను తయారుచేయడం ఎంత కష్టమో అందరకూ తెలిసినదే. అయితే మనవారి కోసం ఎంతో ఆప్యాయతగా ఓర్పుతో తయారు చేసి మీకు అందించడం జరిగినది. ఈ అవకాశమును మీరేకాక మీ సన్నిహితులు, మిత్రులు, బంధువులకు తెలిపి, సద్వినియోగము చేసుకోగలరు.

ఇట్లు
రచయిత
సురేష్,

## పరిసరాల వాస్తు

వాస్తులో పరిసరాల వాస్తుకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఒక్కోసారి గృహము వాస్తురీత్యా నిర్మించుకున్నను, పరిసరాల వాస్తు సరైనదిగా లేనట్లయితే ఆ గృహమునందలి నివసించువారు ఉత్తమ ఫలితాలు పొందడం కష్టము. ఈ పరిసరాలవాస్తు ఎంతో అనుభవజ్ఞుడైన వాస్తు సిద్ధాంతి మాత్రం చక్కగా తెలుపగలడు. నా అనుభవములో పరిసరాల వాస్తు సరిగా లేకుండా గృహము మాత్రము వాస్తురీత్యా నిర్మించుకున్న గృహముల యందలి యజమానులు కాస్త దెబ్బతినడం గమనించడమైనది.

పరిసరాల వాస్తు అంటే ఏమిటి ? మన ఇంటి ప్రహారీ తరువాత బయట స్థలముపై ఉన్న శుభ, అశుభ వాస్తు ప్రభావములను పరిసరాల వాస్తు అంటారు. ఒక్క మాటగా చెప్పాలంటే ప్రతి స్థలముపై వాస్తు ప్రభావము ఉంటుంది. దానిని ఆనుకున్న గృహాలపై ఆ ప్రభావము తప్పనిసరిగా ఉంటుంది. ఒకవేళ పరిసరాల వాస్తు అశుభకరంగా ఉన్నప్పుడు మన గృహముయందలి వాస్తు సరిగా లేకపోయినట్లయితే పది సంవత్సరాలలో ఏర్పడే నష్టము ఒక్క సంవత్సరములోనే ఏర్పడుతుంది. అదే పరిసరాల వాస్తు సరిగా లేకుండా మన గృహము మాత్రము వాస్తురీత్యా నిర్మించు కున్నట్లయితే జరుగబోయే నష్టాన్ని ఎంతో ఎక్కువ కాలంపాటు ఆపేశక్తి ఉంటుంది. ఒకవేళ మన గృహమునకు మంచి వాస్తు పట్టు ఉన్నట్లయితే పరిసరాల వాస్తు సరిగా లేకపోయినా నష్టాలను ఆపుతూ లాభాల దిశగా మన గృహము ముందుకు సాగే అవకాశం ఎక్కువ. ఈ విషయంగా ఇంకా విపులంగా సంపూర్ణంగా సంభాషించుకుందాము. పరిసరాల వాస్తు గురించి తెలుసుకొనే ముందుగా పంచభూతాల గురించి తెలుసుకోవలసి ఉంటుంది. ఈ పంచ భూతాల సమపాళ్ళ సాన్నిహిత్య రూపమే వాస్తు మరియు పరిసర వాస్తు. అంతటి గొప్ప ప్రాధాన్యతను పంచభూతాలు వాస్తు విషయంలో ఆక్రమించాయి. పంచభూతాల సమపాళ్ళ నిర్మాణం లేనిదే వాస్తు, పరిసరవాస్తు లేదు. అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్త ఒక గృహమును మరియు గృహ పరిసరాలను గమనించగానే ఆ ఇంటివారి జాతకాన్ని చెప్పే పరిజ్ఞానాన్ని కలిగిఉంటాడు. భవిష్యత్తులో ఆ ఇంటి వారికి జరుగబోయే పరిణామాలను కూడా చెప్పగలిగే పరిజ్ఞానాన్ని కలిగిఉంటాడు. పరిసర వాస్తు సరిగా ఉండి గృహ వాస్తు కూడా సరిగా ఉంటే వారికి పట్టిందల్లా బంగారమే. గృహస్తులు ఈ విషయంగా ఒకసారి బాగా ఆలోచించుకుని మంచి పరిజ్ఞానము కలిగిన వాస్తు సిద్ధాంతిద్వారా మీ గృహమును పరిశీలింప జేయించుకుంటే అన్ని విధాలా గృహస్తులు సంతోషంగానూ, మంచి అభివృద్ధిని, ఆనందాన్ని పొందగలరు. మీ పిల్లలు మంచి అభివృద్ధిలోకి రాగలరు. అందుకే మంచి పరిజ్ఞానము గల వాస్తు సిద్ధాంతి ముందుగా గృహమునకు వచ్చినప్పుడు తన పరిశీలనలలో ముఖ్య భాగంగా పరిసర వాస్తును గమనించడం జరుగుతుంది. చాలామంది వాస్తు శాస్త్రజ్ఞులు గృహ పరిసర వాస్తును గమనించకనే ఇంటి వాస్తును చెప్పడం జరుగుతున్నది. ఇది పూర్తిగా తప్పు. అందువల్లనే రాత్రిళ్ళు వాస్తు చూడకూడదని పెద్దల ఉవాచ. రాత్రిళ్ళు పరిసరాలు వెలుగులేని కారణంగా సరిగా కనిపించవు. కావున ఎన్నో పొరపాట్లు జరిగే అవకాశం ఉంటుంది. అందువల్లనే రాత్రిళ్ళు వాస్తు చూడరాదని కట్టడి చేశారు. ఈ మాట చెప్పితే వినరని, ఓ నమ్మకము మరియు మూఢనమ్మకము కింద రాత్రిళ్ళు వాస్తు చూడరాదనే నిబంధనను ఏర్పరచారు. అందుకే పెద్దల మాట చద్దన్నం మూట అంటారు.

పరిసరవాస్తు గురించి నాకు జరిగిన ఒక అనుభవాన్ని చెప్తాను. మధ్యప్రదేశ్ రాజధాని అయిన భోపాల్ నందు ఒక గృహాన్ని పరిశీలించడం జరిగింది. పెద్దగా వాస్తు బలం ఆ ఇంటికి లేదు. అయితే బృహత్తరంగా ఆ ఇంటి వారు అభివృద్ధి చెందడం జరుగుతున్నది. రాత్రిళ్ళు చూడడం వద్దన్ననూ ఆ ఇంటి బావమరిది నన్ను బలవంతంగా చూడాలని పిలుచుకు వెళ్ళినందువల్ల తప్పనిసరై చూడడం జరిగింది. ఇల్లు పశ్చిమ సింహద్వారం,

ఉధృతంగా వారి అభివృద్ధిని చూశాను. ఇంటిని గమనించడం జరిగింది. పరిసరవాస్తు రాత్రిళ్ళు కారణంగా గమనించడానికి వీలులేక పోయింది. ఇక రాత్రంతా సరిగా నిద్రలేదు. ఏ కారణం చేత ఆ ఇంటికి అంత ధనం వస్తోంది. పిల్లలు అంత అభివృద్ధి సాధిస్తున్నారు. కలత నిద్రతో రాత్రి గడిపేశాను. తెల్లవారు ఝామునే ఐదింటికే నిద్ర లేచి నా క్లయింట్ అయిన బావమరిది ఇంటికెళ్ళి, నిద్రలేపి మీ బావ గారింటికి వెళదామని తెలిపినాను. అతను నోరెళ్ళబెట్టుకొని ఆశ్చర్యంగా చూడసాగాడు. ఇంత తెల్లవారు ఝామునే అంత అవసరంగా చూడవలసిన అవసరం ఎందుకు అని అడగడం జరిగింది. గృహాన్ని ఇంకొకసారి గమనించాలని తెలిపినాను. పరిసరవాస్తు గురించి అతని వద్ద ప్రస్తావించలేదు. కారణం చాలామందికి పరిసర వాస్తు తెలియక పోవడమే. కాఫీ కార్యక్రమం అయ్యాక ఆదరా బాదరా వారి బావగారింటికి వెళ్ళడం జరిగింది. వెళ్ళడం వెళ్ళడం కారణాన్ని వెతకసాగాను. తప్పనిసరిగా ఈ ఇంటికి ఈశాన్యం శుభకరంగా ఉండాలి. వెంటనే ఇంటి వెనుక భాగానికి వెళ్ళి గమనించాను మరియు మేడపైకి వెళ్ళాను. ఇంకేముంది ఆశ్చర్యకరంగా ఆ ఇంటికి ఈశాన్య వీధిపోటు ఉన్నది. అంతటితో రాత్రంతా బడిన బాధ, బడలిక, వేదనతీరి ఆనందం ఆక్రమించింది. అందుకే రాత్రిళ్ళు వాస్తు చూడరాదని ఋషులు శాస్త్రములలో వక్కాణించారు.

## వాస్తు దోషాలు

వాస్తు దోషాలనేవి ఈ విధంగా ఉంటాయి. అప్పులు చేయడం, అప్పులు అధికం కావడం, అప్పులు తీర్చడం కోసమై కొత్త అప్పులు చేయడం, జీవిత పర్యంతము సంపాదన చేసినా తీరని అప్పులు, క్రుంగిపోవడాలు, ఆత్మహత్యలు, ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించడం, టెన్షన్లు, మానసిక క్షోభ, తీరని వ్యధ, గలాటాలు, కొట్లాటలు, కుటుంబంలో బేజారెత్తించే కలహాలు, భార్యాభర్తల జగడములు, పిల్లలకు విద్య సరిగా రాకపోవడం, పిల్లలు ఎదగకపోవడం, పిల్లలు పుట్టక పోవడం, మరణించడం లేదా అంగవైకల్య జననం, రోగాలు, వ్యాపారాలు సరిగా జరగక పోవడం, పెట్టుబడిపై కనీస వడ్డీ కూడా గిట్టకపోవడం, మానసిక వ్యాకులత, భాగస్థుల సమస్యలు, వ్యవహారాలు, భయంకరమైన రోగాలు, అనారోగ్యాలు, క్యాన్సరు, ఎయిడ్స్, పక్షవాతం, గుండె పోటు, రక్తహీనత, భయం భయంగా ఉండడం, అవమానాలు, వికారి కావడం, సన్యాసం పుచ్చుకోవడం, పిచ్చి పట్టడం, కాని పనుల కోసం పోరాడటం, చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించడం, తప్పుడు పనులు చేయడం, దొరికి పోవడం, వ్యభిచరించడం, ఇతర స్త్రీలపై విపరీతమైన కామ ప్రకోపాలు, ఇంటి ఇల్లాలిపై విసుగు – కోపం, అసహ్యం, కుటుంబ సభ్యుల మధ్యలో ఒకరిపై ఒకరు కీడు చేసుకోవాలని తలచడం, దాడులు చేసుకోవడం, చంపుకోవడాలు, హత్య కావింప బడటం, హత్యలు చేయడం.

దొంగతనాలు, అగ్ని ప్రమాదాలు, అకస్మాత్తుగా సంభవించే ప్రమాదాలు, చర్మ వ్యాధులు, ఉద్యోగం లభించకపోవడం, విదేశాలకు వెళ్ళాలన్నా వెళ్ళలేక పోవడం, ఇతరత్రా.

**ఆడపిల్లల విషయంలో :** ఇతరులను ప్రేమించడం, లేచిపోవడం, పెళ్ళి అయిన తరువాత పూర్వ ప్రేమికునితో కులకడం, పుట్టింటికి చేరుకోవడం, పుట్టింటి వారికి బరువు కావడం, మెట్టినింట కష్టాలు ఎదుర్కొని, భర్త బలవంతంచే పుట్టినింటివారిని పీడించడం.

పై దోషాలను వాస్తురీత్యా సవరించుకోవచ్చు.

నమ్మండి నమ్మకపొండి, ఇలాంటివి ప్రపంచంలో జరుగుతాయా అనే సంఘటనలు కూడా నా అనుభవములో చూడటమైనది. అక్షర రూపంగా వాటిని వ్రాయలేను. అసహ్య కరమైన సంఘటనలను వ్రాయడం మంచిది కాదనే ఉద్దేశ్యంతో అక్షర రూపం చేయలేదు. అయితే వారింట వాస్తు దోషాలు సవరించిన తరువాత అటువంటివి భవిష్యత్తులో జరుగకపోవడం నిజంగా వాస్తు గొప్పతనమే. భగవంతుడు మనకిచ్చిన ఈ వాస్తు సవరణల అవకాశానికి మనస్ఫూర్తిగా,

హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

రెండవది పరిశోధనలు చేసి ఎన్నో సమస్యలకు పరిష్కారాలు సూచించిన వాస్తు శాస్త్రవేత్తలకు కూడా మనస్ఫూర్తిగా, హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను. ఈ పరిశోధనలు ఇంతటితో ఆగక బాగా ఎక్కువగా చేసి ప్రజలకు వాటి ఫలములను ఇంతకు ముందులాగే అందించాల్సిందిగా నా హృదయ పూర్వక ప్రార్థన.

ప్రజలకు ఓ ముఖ్య గమనిక ఏమంటే వాస్తు పనిచేస్తుందా లేదా అనే విషయం ప్రక్కన పెట్టి ఏ నిర్మాణమునైనా వాస్తురీత్యా నిర్మించుకోవాలని, తద్వారా అందరూ ఆనందంగా ఉండాలని నా అభిమతము.

## వాస్తుపై విమర్శలు

సాధారణంగా విద్యావంతులు ఏ విషయాన్ని ఒక పట్టాన నమ్మరు. వీరికి ప్రతి ఒక విషయమూ శాస్త్రీయంగా ఉండాలి. వీరికి ఏ శాస్త్రముపై నైనా శాస్త్రీయత కనిపించకపోతే దానిని నమ్మకపోగా, విమర్శకూడా చేస్తారు. ఇందులో ఎవరిలోపమూ లేదు. ఇది మంచి పద్ధతి కూడాను. వీరు విమర్శ చేయడం వాస్తు శాస్త్రాన్ని శాస్త్రీయము అనే విషయాన్ని వాస్తుశాస్త్ర శాస్త్రజ్ఞులు నిరూపించడం కూడా జరిగింది. అందుకే ఈనాడు విద్యావంతులు ముఖ్యంగా ఎందరో డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు ఇంకా పెద్ద క్యాడర్‌లో ఉండే ప్రభుత్వ అధికారులు తమ ఇళ్ళను నిర్మించుకొనే సమయంలో వాస్తు శాస్త్రాన్ని గమనించి పరిపక్వత పొందిన వాస్తు శాస్త్రవేత్త చేత తమ ఇంటిప్లానులను పరిశీలింపచేయించుకొని నిర్మాణము కొనసాగిస్తున్నారు. ఇది ఎంతో ఆనందించదగ్గ విషయము. ఈ విషయము మీతో సంభాషించుచుండగా నాకు ఒక ఉదాహరణ గుర్తుకొచ్చింది.


1. కేరళయందలి కొట్టాయంలో ఒకరు వాస్తు చూడాలని పిలిచినప్పుడు అక్కడికి వెళ్ళడం జరిగింది. లాడ్జ్ వాకిలి వేస్తుండగా, నాకు వేలు తగిలి రక్తం గడ్డకట్టింది. నొప్పి ఎక్కువ ఉండడంతో నన్ను పిలుచుకు వెళ్ళిన పార్టీవారు నేను వద్దన్నా వినకుండా బలవంతంగా ఒక పెద్ద డాక్టరు వద్దకు పిలుచుకువెళ్ళారు. డాక్టరు నా వేలిని పరీక్షచేసి మందు వేసి కట్టుకడుతూ మీరు ఏంచేస్తారు అని అడిగాడు. నేను వాస్తు సిద్ధాంతిని అని చెప్పాను. అతను వెంటనే వాస్తు అంతా ఫార్సు అని చెప్పాడు. వాస్తు, గీస్తు అనేదంతా ఏమీ లేదు. ఇది అమాయకులను మోసం చేయడం తప్ప ఇంకేంలేదని చెప్పాడు. న్యాయవాది వృత్తి చేస్తున్న మీరే ఇటువంటి పని చేయడం ఏమన్నా బాగుందా! ఇకపై మీ పద్ధతులు మార్చుకోండి లేదా అవమానాల పాలవుతారు అని నాకు సలహా ఇచ్చాడు. ఆయనతో కాసేపు వాదించాను. వాస్తు శాస్త్ర శాస్త్రీయతాన్ని ఆయన ముందరపెట్టి వాదనకు దిగాను. నేను మాట్లాడే ఇంగ్లీషుకు ముగ్ధుడైయ్యాడే గానీ నా వాస్తు శాస్త్రీయతను మాత్రం ఒప్పుకోలేదు. సరే ఇంక చేసేదేముంది. చిట్ట చివరగా ఒక నిర్ణయానికి వచ్చి మీ ఇంటికి వెళాదాము, మీ కుటుంబ సభ్యుల ఫ్యూచర్ ఏమి అని నేను చెప్పగలను అని చెప్పాను. రెండు సంవత్సరాల క్రితం ఒక పెద్ద భవంతిని నిర్మించుకున్నాడు. క్రింద నర్సింగ్‌హోం, పైన ఇల్లు. ఆఖరికి నర్సింగ్ హోం, ఇల్లు చూపించ లేదు. నాకెటువంటి వీక్‌నెస్ లేవు. నేను యం.డి.డాక్టర్‌ను, ఈ వాస్తు గీస్తు అంతా మోసం. అందుకే నేను మీకు చూపించను అన్నాడు. సరే చేసేదేముంది, అరగంట డాక్టర్‌తో బిగ్గరగా వాదించాను మీ మాటను వెనక్కి తీసుకొమ్మని. తరువాత లాడ్జ్ రూంకి వెళ్లిపోయాను.

ఇంకా కొట్టాయంలో నాకు రెండు రోజుల పని ఉంది. మరుసటి రోజు ఉదయం ఒకసారి చెక్‌అప్‌కు రమ్మని చెప్పినందువల్ల నేను ఉదయం 10గం॥లకు హాస్పిటల్‌కు వెళ్ళాను. నన్ను చూడగనే "హై సిద్ధాంతి హౌ ఆర్ యు, మై వైఫ్ ఈజ్ ఇంటరెస్టెడ్ టు షో అవర్ నర్సింగ్‌హోం అండ్ హౌస్ టుయు. టుడే మార్నింగ్ వుయ్ బోత్ డిస్‌కస్డ్ అబవుట్ వాస్తు అండ్ షి సజెస్ట్ మి టు వెరిఫై అవర్ హౌస్ విత్ యు" (సిద్ధాంతిగారు బాగున్నారా, మా ఆవిడ శ్రద్ధ చూపించడం వల్ల మీకు ఇల్లు, నర్సింగ్‌హోం చూపించాలని అనుకున్నాను. ఈ దినం ఉదయం


మేమిద్దరం వాస్తు గురించి మాట్లాడుకున్నాం, ఇంటిని, నర్సింగ్‌హోంని చూపించమని నాకు తెలిపినందువల్ల మీకు చూపించాలని నిర్ణయించుకున్నాను) అని చెప్పాడు.

డాక్టర్ నర్స్‌ని పిలిచి వచ్చిన పేషంట్లను కాసేపు కూర్చోమని, ఒక అరగంట మమ్మల్ని డిస్‌టర్బ్ చేయవద్దని నర్సుకు చెప్పి నన్ను మేడపైకి పిలుచుకెళ్ళాడు. ముందుగా తన భార్యకు నన్ను పరిచయం చేశాడు. ఆమె సాదరంగా ఇంటిలోనికి ఆహ్వానించింది. ముందుగా క్షమాపణలు కోరింది. ఎందుకు అని నేను అడిగాను. నిన్నటి దినం డాక్టరుగారికి మీకు వాస్తు విషయంగా వాదన వచ్చిందట కదా! మీరు నొచ్చుకొని లాడ్జికి వెళ్ళారని డాక్టర్‌గారు నాకు తెలిపినందువల్ల మీకు సారీ చెపుతున్నాను అంది. ముందుగా స్నాక్స్, కాఫీ తీసుకున్న తరువాత మాత్రమే లోనికి వెళదామని కండీషన్ పెట్టి అవి ముగించిన తరువాత ఇంటి పరిశీలనకు లోనికి వెళ్ళడం జరిగింది. ఇంటిని మొత్తం గమనించడం జరిగినది. వారికి ఒక అబ్బాయి, ఒక అమ్మాయి అని తెలిపినారు. సరే, అబ్బాయి విషయం జాగ్రత్త అని చెప్పాను. ప్రమాదకరమైన స్థలాలకు అబ్బాయిని పంపవద్దని తెలపడం జరిగింది. ఉదాహరణకు ఈతకు, కారు డ్రైవింగ్ నేర్చుకోవడానికి, పెద్ద మేడలు ఎక్కకుండా తదితర పనులు చేయకుండా చూసుకోమని తెలపడం జరిగినది. ఓ పక్క డాక్టర్ గారు పగలబడి నవ్వారు నా మాటలు విని. అయితే డాక్టర్ గారి భార్య మాత్రం ఆలోచనలోపడి దీనికి పరిష్కారం గురించి అడిగినారు. నేను పరిష్కారం చెప్పబోయేంతలోపే డాక్టర్ గారు మధ్యలో అడ్డు తగిలి ఇటువంటి భయాలు పెట్టడమేనా మీ పని! అందుకే ఇటువంటివి నాకు అసహ్యకరమని డాక్టర్ నాపై కాస్త ఏవగింపుతోనే మాట్లాడాడు. డాక్టర్ గారి భార్య ఎంతగా కూర్చోమని చెపుతున్నా నేను క్రిందకు రావడం జరిగింది. నాపని చూసు కోవడానికి నేను బయటకి వెళ్ళేలోపే డాక్టర్ గారి భార్య కిందికి వచ్చి, బలవంతంగా మరీ నన్ను మేడపైకి తీసుకువెళ్ళింది. డాక్టర్ ఎప్పుడూ ఇలాగే అన్ని విషయాలలోనూ ఉంటారు. మీరేమీఅనుకోకుండా మాకు పరిష్కారం చూపించి వెళ్ళండని కోరింది. వెంటనే లోపలినుండి డాక్టర్ "గెట్ హిమ్ అవుట్" అని కేక వేశారు. అంత మాట అనిపించుకున్న తరువాత ఒక క్షణం కూడా అక్కడ ఉంటానా ! వెంటనే లేచాను. డాక్టర్ గారి భార్య నా ఫీజు కింద అడగకపోయిననూ రెండువేలు ఇవ్వడానికి వచ్చింది.

అ డబ్బును తిరస్కరించి మర్యాదగా ఆమెతో, "ఇంత అవమానం జరిగిన తరువాత కూడా ఇక్కడ ఒక క్షణం కూడా ఉండను, మీరు వద్దు మీ డబ్బు వద్దు" అని కాస్త కోపంగా వెళ్ళిపోయాను. ఇది జరిగిన ఆరు నెలల తరువాత డాక్టర్ ఫోన్ చేసి, ముందుగా క్షమాపణ కోరుకొని ఒక్కసారి కేరళకు రండి, మీరు ఎందులో వచ్చినా ఖర్చు భరించుకుంటాను అని వేడుకున్నాడు. ఏం జరిగింది అన్న తరువాత ఒక నిముషం వెక్కి వెక్కి ఏడవడం జరిగింది. అంత పెద్ద డాక్టరు ఏడుపు విన్న తరువాత చలించి పోయాను. కాస్త మాటలు మాట్లాడాను. కొద్దిగా కోలుకున్న తరువాత తన కుమారుడు ఇతర స్నేహితులతో కలిసి ఈతకు వెళ్ళి చనిపోయాడని, ఇది జరిగి 10 రోజులవుతోందని పూర్తిగా కుటుంబమంతా దుఃఖపూరితంగా ఉన్నామని, మీ మాట పెడచెవిన పెట్టినందుకు, మిమ్మల్ని అవమానించినందుకు నాకు తగిన శాస్తి జరిగిందని బొంగురు పోయిన కంఠంతో, గద్గద స్వరంతో చెప్పాడు. సరే కాసేపు మాట్లాడిన తరువాత వీలు చూసుకొని ఈసారి వస్తానని తెలిపినాను. అదంతా ఏమీ లేదు, వెంటనే, తక్షణమే, ఇప్పుడే, ఉన్నపళంగా బయలుదేరి రమ్మని తన భార్య పరిస్థితి చాలా ఆందోళన కరంగా ఉందని, నా విషయంలో విపరీతమైన కోపంతో ఉంది, ఎవరెంత చెప్పినా వినడంలేదు, నిన్న రాత్రి ఆత్మహత్యా ప్రయత్నం చేసింది, ఇక అయ్యింది అయ్యిందని మిమ్మల్ని పిలిపిస్తానని తెలిపిన తరువాత కొద్దిగా నా విషయంలో నెమ్మదించింది. మీరు ఇక్కడున్నట్లుగా రావాలని కోరడం, నేను వెంటనే వెళ్లడం జరిగింది.




ఆ ఇంటికి ఈశాన్యం కోల్పోయింది. దక్షిణ నైఋతి తలుపు. తూర్పు భాగంలో ఖాళీ లేదు. పశ్చిమ, దక్షిణ భాగం కాంపౌండు. అబ్బాయి విషయం చెప్పడంతోనే నన్ను లేగ్గొట్టి బయటకు పంపాడు. ఇంకా ఈ ఇంటికి జరగాల్సిన దోషాలు, తతంగాలు చాలా ఉన్నాయి. అవన్నీ చెప్పనీయకనే నన్ను బయటకు పంపారపుడు. ఈ ఇంటికి సూచించన మార్పులు.




ఒకసారి పై ప్లానును గమనించండి. కోల్పోయిన ఈశాన్య భాగాన్ని పక్కింటి వారితో మాట్లాడి కొనడం జరిగింది. విపరీతంగా ఉన్న పశ్చిమ, దక్షిణ ఖాళీ ప్రదేశాలను షాపులు కట్టి మరియు షాపుల పైన క్లాంపెక్సులు కట్టి తగ్గించడం జరిగింది. ఇక ఇంటికి షాపులకు మధ్యలో బలమైన వృక్షాలు నాటించడం జరిగింది. దక్షిణ నైఋతి ద్వారములు తీసివేయించి, దక్షిణ ఆగ్నేయ దిక్కుగా మార్చడం జరిగింది. ఈశాన్య భాగంలో బోర్ వేయడం, నీటి గుంత ఏర్పాటు చేయడం జరిగింది. ఎటువంటి పరిస్థితులలోను ఇల్లు మారనని డాక్టర్ చెప్పారు. అందువల్ల ఉన్నంతలోనే మార్పులు చూపాను.

రెండు ప్లానులలోను లోపల భాగాలు చూపించలేదు. కారణం ఎక్కువ రూములు, హాళ్ళు, ఆపరేషన్ థియేటర్లు ఉన్నందువల్ల అంతపెద్ద ప్లాను ఇక్కడ అవసరం లేదు కాబట్టి అవన్నీ చూపించలేదు.

నాస్తికులు చాలామంది వాస్తు నమ్మరు. నమ్మినా నమ్మకపోయినా వాస్తు పనిచేస్తుంది. ఇది మాయ, మంత్రం కాదు. ఇది ఒక శాస్త్రీయమే. విమర్శకులు విమర్శ చేస్తూనే ఉంటారు. అయితే వాస్తు వల్ల ఉపయోగం లేకపోతే ఇన్ని కోట్ల మంది వాస్తును ఎందుకు పాటిస్తున్నారు ? ఉదాహరణకు ఎన్నో ప్రైవేట్ వ్యాపార సంస్థలు మంచి లాభాలతో ముందుకు వెళుతున్నాయి. వీరందరూ వాస్తును పాటిస్తారు. అదే వాస్తు పాటించని ప్రభుత్వ సంస్థలు కుంటుబడి ఎంతగా డీలా పడిపోవడం మీరు గమనిస్తూనే ఉన్నారు గదా!

## వాస్తుపై ప్రశ్నలు - సమాధానాలు

స్వర్గం ఎలా వుంటుందో మనకు తెలియదు. అయితే స్వర్గంపై ఋషులు తాము రచించిన కొన్ని గ్రంధములయందు విశదీకరించారు. ఋషులు మహానుభావులు. బహుశా వారు స్వర్గమునకు వెళ్ళి వచ్చి ఉండనైనా వుండవచ్చును. లేదా మనో నేత్రంతోనైనా గమనించి వ్రాసి వుండవచ్చు. ఏది ఏమైననూ ఋషులు వ్రాసిన గ్రంధములయందు ప్రతి ఒక్క విషయమూ సమాజ శ్రేయస్సు కోరి వ్రాసినవే ఎక్కువగా వుంటాయి. ఇంత వరకు ఏ ఋషి పుంగవుడు వ్రాసిన గ్రంధము యందు తప్పు వ్రాశారు లేదా అబద్దాలు వ్రాశారనే విషయము ప్రాచుర్యం పొందలేదు. ఎందుకంటే మహానుభావులైన ఋషులు అబద్దాలు చెప్పడము వుండదు. ఋషి వేషము వేసిన వారు అబద్దాలు చెప్పడము జరుగును, అగాయిత్యాలు చేయడము జరుగును.

(పుస్తకమనగా చదువు సమయంలో విసుగు, విరక్తి కలిగించ రాదు. అందుకే నేను వ్రాసిన ప్రతి ఒక్క పుస్తకము విజయాన్ని అందుకుంటున్నదని చాలా మంది తెలుపుతున్నారు. ఇదే రచనా శైలిని పాటించమని వాస్తు పేరు చెప్పి పుస్తకము నిండుగా వాస్తు విషయాలు పెట్టకుండా **"శుభవాస్తు"** వాస్తు పుస్తకమును రచించిన రీతిలోనే ప్రతి ఒక్క పుస్తకమును రచించమని చాలా మంది కోరారు. ప్రత్యేకంగా రాజస్థాన్ రాష్ట్ర రాజధాని జైపూర్ నందలి నా ఆప్త మిత్రుడైన భరద్వాజ్ ఈ పుస్తకమునకు వెన్నముఖ లాంటి థీమ్‌ను అందించారు. ఈ థీమ్‌కు పరిపక్వత కలిగిన రూపమును నా ఆప్త మిత్రుడైన హైదరబాద్ నగరము యందలి ఆస్ట్రోలజర్, శ్రీ సాయిరాం గారు అందించారు. వీరి ఆలోచనలను దృష్టిలో వుంచుకొని స్వాముల వారిని మరియు పరిసరాలను అద్భుతమైన కేరళ రాష్ట్రమును పుస్తకములో రచించడము జరిగినది. స్వాముల వారికి ఇస్తున్న మర్యాద, గౌరవము, ఇది మాత్రం సృష్టించినది కాదు. మానవుని అవతారమెత్తిన భగవంతునికి ఎలాంటి గౌరవము లభిస్తుందో నేను ప్రత్యక్షంగా ఉత్తరాది మఠ పీఠాధిపతి అయిన శ్రీ శ్రీ శ్రీ సత్యత్మాతీర్థరు విషయంలో గమనించాను. వీరికి వాస్తు శాస్త్రంపై మక్కువ లేదు, ఈ వాస్తు శాస్త్రమును వారి ఉపన్యాసాలలో వాడినదీ లేదు. అయితే ఒక గొప్ప శక్తి తిరిగి జన్మ ఎత్తింది అను దానికి రుజువుగా వీరు ఉన్నారు కాబోలు అనుకొని అక్కడి సంగతులను చాలా కొన్నింటిని మాత్రం తెలపడమైనది - రచయిత).

ఇక చదవండి.

స్వర్గం అంటే సమస్త సుఖ, సంతోష, భోగ భాగ్యానందాలు లభించు స్థానము. ఇటువంటి స్వర్గంతో సమానమైన ఒక స్థలం మన భారతదేశంలో వుందని ప్రతితీ. అదియే కేరళ రాష్ట్రం - (Kerala - Heaven on the Earth). ఈ కేరళ రాష్ట్రంలో ఎరుమల కొండకు దగ్గరగా పంపానది తీరము యందు ఒక మహర్షి ఆశ్రమమును ఏర్పాటు చేసుకొని శిష్యులకు విద్యాబోధన చేస్తూ వుండెను. ఈ మహర్షి నామదేయము నిత్యానంద ప్రభుపాద వారు. వాడుక బాషలో వీరిని భక్తులందరూ నిత్యానంద స్వామి అని పిలుచువారు.

మీరు విదేశాలలో నివసించే భారతీయులైతే, మీకోసం ఒక అవకాశం. విదేశాలలో మీరు గృహం నిర్మించదలిస్తే ముందుగా స్థలం మరియు అందు మీరు కొను భాగమును ఇ-మెయిల్ ద్వారా పంపి వాస్తుశాస్త్ర రీత్యా సవరణ కావించి, మంచి ఫలితాలను సాధించకోగలరు. మన భారతదేశ సంప్రదాయము మరియు విదేశీ సంప్రదాయమునకు విపరీతమైన వ్యత్యాసం కలదు. ఉదాహరణకు వైవాహిక జీవితం. మన దేశంలో విడాకులు అను మాటకు విలువ లేదు. విడాకులు తీసుకున్నవారిని తక్కువ చూపుతో చూడడం మీకు తెలిసినదే. అదే విదేశాలలో ఇది ఒక సాధారణమైన ప్రక్రియ. దీనికి కారణం వారు పాటించు గృహ నిర్మాణ క్రమము. అంతెందుకు విదేశాలలో నివసించే మన భారతీయులు కూడా విడాకులు తీసుకోవడం సాధరణ విషయమవుతున్నది. దీనికి పరిష్కారమొక్కటే - వాస్తు శాస్త్రము. మీపై ఆప్యాయతతో తెలపడమైనది. ఆపై మీ ఇష్టం. వాస్తు శాస్త్రమును నమ్మి ఇంతవరకు చెడినవారు లేరు. అయితే అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్తను మాత్రమే కలిసి సలహాలను పొంది, సుఖజీవనమును సాగించెదరు. - రచయిత, సురేష్.

శ్రీ నిత్యానంద స్వామి వారు సదా సత్య స్వరూపులై సాత్వికాహారాన్ని భుజిస్తూ సమాజ శ్రేయస్సును కోరుతూ ఎన్నో రచనలు అనేక శాస్త్రములపై రచించడము జరిగినది. వీరికి ఏ శాస్త్రం నందు అయిననూ మంచి పరిణితి కల్గిన పరిజ్ఞానము వుండెడిది. చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలకు శ్రీ నిత్యానంద స్వాముల వారంటే మహాభక్తి, భయము, గౌరవము. వీరి మాటకు చుట్టు ప్రక్కల ఎక్కడా తిరుగు లేదు. వీరు ఏ విషయంలోనూ తల దూర్చు వారు కాదు. అయితే సమాజ శ్రేయస్సు విషయానికి వచ్చినప్పుడు మాత్రం తన వంతు కర్తవ్యంగా విషయాన్ని పూర్తిగా విశదీకరించి పరిశీలన చేసి ఫలితాలను ఏకరువు పెట్టి మంచి చెడ్డా విషయాలను ఆలోచన చేయమని ప్రబోదించెడివారు. ప్రతి ఒక విషయము యందును నిస్వార్ధ బుద్ధి వుండడము వల్ల మాట చక్కగా వుండెడిది. అక్కడ వున్న వారు ప్రతి ఒక్కరూ స్వామి వారి నిస్వార్ధ గుణాన్ని బాగా ఆకలింపు చేసుకొని దైవ స్వరూపంగా భావించెడివారు. దర్భీ చేయి పడని కాషాయ గుడ్డలు మాత్రమే ధరించి కఠోరమైన నియమ నిష్టలతో అత్యంత భక్తి శ్రద్ధలతో భగవంతున్ని ప్రార్థన చేస్తూ శిష్యులకు విద్యాభ్యాసమును గావించెడివారు. వీరి దగ్గర శిష్యరికం చేయు కొరకు చాలా దూర ప్రాంతాలముల నుంచి సైతం విద్యార్థులు వచ్చు వారు. అయితే వచ్చిన వారి యందలి పఠనాశక్తిని, ఇతర విషయాలను శ్రద్ధగా పరిశీలన చేసుకొని సంఘ హితమును దృష్టిలో వుంచుకొని సమాజ శ్రేయస్సును కోరి ఉత్తమములైన వారిని మాత్రమే విద్యార్థులుగా కొనసాగించెడి వారు. అక్కడ ఆ ఆశ్రమానికి దూరంగా గల రాజ వంశీకులు సైతం స్వామి వారి పట్ల గౌరవ మర్యాదలు చూపిస్తూ ఆశ్రమం జరుగు బాటు కోసం కావలసినంత ధన ధాన్యాలను, పశువులను పంపెడివారు. అయితే శ్రీ నిత్యానంద స్వాములు వారు మాత్రం ఆశ్రమముకు ఎంత వరకు కావలెనో అంత వరకు మాత్రమే పుచ్చుకొనెడి వారు. ఒక్క దమ్మిడీ కూడా ఎక్కువుగా స్వీకరించెడివారు కాదు.

వీరి ఆశ్రమము నుంచి విద్యాభ్యాసము ముగించుకున్న విద్యార్థులు ఇతర ప్రాంతములలో గొప్ప విద్వాంసులుగా చలామణి అయ్యే వారు. మంచి నడవడిక, క్రమ శిక్షణా కలిగిన పద్ధతులతో నడుచుకుంటూ సమాజాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యాన్ని ఎల్లవేళలా పాటిస్తూ గురువుగారి ఆజ్ఞానుసారం జీవనాన్ని జరుపుకొనే వారు.

ఆశ్రమ వాతావరణం అత్యంత ఆహ్లాదకరంగా ఉంటుంది. లేళ్లు (జింకలు), కుందేళ్లు తమ స్వస్థలముగా భావిస్తూ ఆశ్రమము యందే నివాసము ఏర్పరుచుకునేవి. ఆశ్రమమునకు పాడి సమృద్ధిగా వుండెడిది. విద్యార్థులను చూడటం కొరకు తల్లిదండ్రులు మరియు వారి సంబంధీకులు వచ్చినప్పుడు వారికి ఏ లోటూ రాకుండా కావలసినవన్నియూ ఆశ్రమముయందు లభించెడివి. పూర్తిగా ప్రశాంత వాతావరణము, చుట్టూ దట్టమైన అరణ్యము, మామూలు చెట్లతో పాటు ప్రత్యేకంగా ఇక్కడ ఔషదీమొక్కలు ఎక్కువగా వుండెడివి. విద్యార్థుల సంబంధీకులు ఏదైనా రోగముతో ఆశ్రమమునకు వచ్చిననూ ఆశ్చర్యకరమైన రీతిలో వారి రోగము నయమైయ్యేది. అందుకే ఈ ఆశ్రమమునకు నిత్యానందాశ్రమమే అని కాక విద్యానందాశ్రమము లేదా వైద్యానందాశ్రమముగా చలామణి అయ్యేది. ఆశ్రమమునకు ఏ విషయము యందైనా సహాయము కావలసినచో సేవలు చేసుకోవడానికి వేలల్లో జనం చుట్టు ప్రక్కల గ్రామముయందలి వారు సిద్ధంగా వుండెడివారు. ఆశ్రమము దినదినాభివృద్ధి అయ్యేది. వచ్చు వారు ఎక్కువ అవుతున్నారు. ఆశ్రమమునకు ఇతరులు ఎక్కువగా రావడము నిషిద్ధము. ఏలనగా జనం వచ్చు కొద్దీ విద్యార్థులకు దృష్టి మరలుతుంది. తద్వారా విద్యపై శ్రద్ధ తగ్గే అవకాశం మెండు. కొద్ది రోజులు అయిన తర్వాత ఆశ్రమ బాధ్యతలన్నింటిని తన ప్రియ శిష్యుడైన నిరంజన ప్రభు దాసులకు అప్పజెప్పి దేశాటనకు ప్రయాణం కావాలని తలచారు.

స్వామి వారి ఆలోచన అయిన దేశాటన విన్న తోడనే శిష్యులందరూ ఇక గుసగుసలు ప్రారంభించినారు. ఇక అదే పనిగా గురువుల దృష్టిలో పడే ప్రయత్నం ఎక్కువుగా చేసెడివారు. సూర్యోదయాత్ పూర్వమే పంపానదిలో స్నానపానాదులు ఆచరించి గురువు గారికి కావలసిన నిత్య కర్మానుష్టానములకు సర్వమూ సిద్ధము చేసెడివారు.

గురువు గారితో దేశాటనకు పోవడమంటే మాటలా! ఇది సామాన్య విషయము కాదు. ఎన్నో విషయాలలో గురువుగారు ఆరితేరిన వారు. గురువు గారితో పాటు దేశాటనకు వెళ్తే ఎన్నో ప్రదేశాలను తెలుసుకోవచ్చును, పవిత్రమైన దేవాలయాలను సందర్శించవచ్చును, గురువు గారి నుంచి ఎన్నో విషయాలను గమనించవచ్చును. పైగా దేశాటన అనునది జ్ఞాన సమృద్ధి కారకము. అందుకే పూర్వ కాలము రాజులు తమ పిల్లలను దేశాటనకు పంపెడివారు.

గురువు గారు నిర్ణయించిన దేశాటన తేదీ దగ్గర పడుతోంది. ఇక శిష్యుల్లో ఒకటే హడావుడి, తొందర, తాపత్రయము. శిష్యులలో ఎవరిని ఎన్నుకుంటారో తెలియదు. ఎంత మందిని పిలుచుకు పోతారో అదీ తెలియదు. ఒకటి రెండు రోజుల్లో విషయము తెలిసిపోతుంది. ఇక ఒకటే హడావుడి మొదలు.

స్వామి వారి ప్రథమ శిష్యుడైన నిరంజన ప్రభుదాసుల వారి మనస్సు మనస్సులో లేదు. కారణం గురువు గారిని వదిలి వుండాలంటే ఎంతో ఇబ్బంది. ఎంత మాత్రం వీరికి మనస్సు నిదానము లేదు. గురువు గారితో తప్పనిసరిగా దేశాటనకు వెళ్లాల్సిందే. ఎలా. గురువుగారి ఆజ్ఞ ఏమో ఆశ్రమ సంరక్షణ. అయితే మనస్సు పీకడము మాత్రం గురువు గారితో దేశాటన. ఎలా చేయాలి. ఏం చేయాలి. ఏది ఏమైననూ చిట్టచివరిగా గురువు గారి ఆజ్ఞను తప్పనిసరిగా పాటించాల్సిందే. పండ్ల బిగువున బాధను ఓర్చుకుంటూ నిత్య కర్మలను చేయ సాగాడు. ఇదంతయూ తన కర్మ అని సరిపుచ్చుకొని కార్యక్రమములను మాత్రం శ్రద్ధగానే చేస్తుండెడివారు. ఇవన్ని విషయాలను స్వాముల వారు గమనిస్తూనే వున్నారు.

తన ప్రథమ శిష్యున్ని తృప్తి పరిచి దేశాటనకు ప్రయాణం కావాలని గురువు గారు నిర్ణయించుకున్నారు. వీరిది చాలా గొప్ప మనస్సు. ఎవరి బాధను చూసి ఉండలేరు. ఒకానొక శుభ గడియలో తన ప్రియ శిష్యున్ని దగ్గరకు పిలిచి ఉపదేశం కావించారు. ప్రియ శిష్యుడు ఆనంద భరితుడయ్యాడు. అంత వరకూ ఉన్న బాధంతయూ చేతితో తీసినట్టుగా తొలగిపోయెను. మనసంతా విపరీతమైన ఉత్సాహంతో ఆనందంతో నిండెను. ప్రతి ఒక్క కార్యక్రమము శ్రద్ధగా చేస్తున్నాడు. స్వాముల వారు చిరునవ్వుతో చిద్విలాసంగా శిష్యుని సంతోషాన్ని చూసి తృప్తిగా తలపంకించి దేశాటనకు తేదీని నిర్ణయించారు.

ఒకానొక శుభ దినంనాడు శుభ గడియలో స్వాముల వారు దేశాటనకు తన శిష్యులలో 20 మందిని మాత్రం వెంటబెట్టుకొని ప్రయాణమయ్యారు. మిగిలిన ఆశ్రమము యందలి శిష్యులు గురువు గారిని మరియు ఇతర సహచర విద్యార్థులను ఆశ్రమము నుంచి చాలా దూరము వరకు తోడు వచ్చి వెళ్లమని స్వాముల వారి ఆజ్ఞ అయ్యాక స్వాముల వారికి పాద నమస్కారములు చేసుకొని కళ్లనీళ్ల పర్యంతమై రెండు చేతులెత్తి స్వాముల వారిని మొక్కుతూ స్వాముల వారిని దేశాటనకు సాగనంపారు.

దట్టమైన అడవిలో ప్రయాణం ముందుకు సాగుతూ వున్నది. స్వాముల వారి వయస్సు 82 సంవత్సరములు. శిష్యుల వయస్సు 14 నుంచి 25 సంవత్సరముల వరకు ఉన్నవి. అందరూ నిత్యనూతనంలో వున్న నవయవ్వనులే. అయితే స్వామి నడిచినంత వేగంగా వీరు నడువలేకపోతున్నారు. కొండలు, గుట్టలు, స్వాముల వారు ఎవరి ఆసరా లేకుండా చక చకా వేగంగా ముందుగా వెళ్లి పోతున్నారు. స్వాముల వారిని అందుకోవాలంటే వీరు పరుగులు పెట్టాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. ప్రతి ఒక్క విషయంలోనూ స్వాముల వారి చర్య శిష్యులకు అబ్బురమనిపించేది.

సూర్యుడు అస్తమించు సమయానికి ఆశ్రమ వాసులందరూ ఒక కొలను దరిదాపునకు చేరుకున్నారు. కొలను చేరిన తోడనే స్వాముల వారి ఆజ్ఞ ప్రకారము అక్కడ గుడారాలు వేశారు. సంధ్యావందనం అయిన పిదప స్వాముల వారు ఒక పెద్ద వృక్షం చెంత విశ్రమించారు. శిష్యులందరూ స్వాముల వారి చుట్టూ చేరి సపర్యలు మొదలు పెట్టారు. ముగ్గురు శిష్యులు మాత్రం వంట కార్యక్రమంలో తలమునకలై వున్నారు. మిగిలిన వారందరూ అత్యంత

ఆతృతతో స్వాముల వారి చుట్టూ చేరి గురువు గారి నోటి నుంచి ఏమేమి ఉపదేశాలు విందామా అని ఒళ్లంతా చెవులు చేసుకొని ఎగబడి స్వాముల వారి దగ్గరగా చేరారు.

వీరి ఆతృతను గమనించిన గురువు గారు వీరికి హితోపదేశాలు చెప్ప సాగారు. గురువు గారి ముఖం తేజస్సుతో వెలిగి పోతున్నది. వారి ముఖంలో ఎక్కడా బడలిక అనునది కానరావడం లేదు. చుట్టూ చేరిన శిష్యులు గురువు గారి ముఖంలో కానవస్తున్న వెలుగును కళ్లింత చేసుకొని చూడసాగారు. గురువు గారు ఎంతో గొప్ప వారని వారికి బాగా తెలుసు. అయిననూ ప్రత్యక్ష పరిశీలన ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. ఇందు కోసమే గురువు గారితో దేశాటనకు ప్రయాణం కావాలని శిష్యులందరూ తలచేది. మహానీయులు ప్రక్కన ఉన్నట్లు అయితే వారి నుంచి సోకిన గాలి కూడా మంచిదని జ్ఞానుల నమ్మకము మరియు నిరూపితము. ఇంతలో స్వాముల వారు తన కనులను తెరచి నిర్మలమైన చూపులను తన శిష్యులపై ప్రసరింప చేసి వారందరిని ఆశీర్వదించి కాసేపు విశ్రమించండని తెలిపిననూ శిష్యులు వినక తమకు విశ్రాంతి అవసరము లేదని, మీకు దగ్గరగా వుండడమే విశ్రాంతి అని తెలుపుకున్నారు. ఆనంద భరితుడైన గురు పాదులు తమ శిష్యులను తృప్తిగా చూడ సాగారు. ఇంతలో ఒక్కొక్క శిష్యుడు ఒక్కో ప్రశ్న అడుగుతూ వస్తున్నారు. శిష్యులు అడిగిన ప్రశ్నలన్నింటికి స్వాముల వారు చక్కగా సమాధానాన్ని ఇస్తున్నారు.

ఒక శిష్యుడు గురువర్యా! మనిషి బాధలకు గురి కాకుండా అభివృద్ధి దిశగా నడుచుటకు ఏమైనా ఉపాయములు ఉన్నవా? అని అడిగాడు. అందులకు స్వామి వారు "మానవుడు తన కష్టమును తొలగించుకొని అభివృద్ధిని అందుకోవలెనన్న కొన్ని మార్గములు కలవు. అందులో ముఖ్యమైన వాటిలో మొదటిది దైవ ప్రార్థన, రెండవది వాస్తు శాస్త్ర సహాయము అని తెలిపినారు. వాస్తు శాస్త్రము అనగానే ఏమిటి అని ఒక శిష్యుడు సందేహాన్ని వెలిబుచ్చెను. అంత తోడనే స్వాముల వారు వాస్తు శాస్త్రమనునది మహా గొప్ప శక్తి కలిగినటువంటి శాస్త్ర మనియు ఇది ఆచరించిన వారు అత్యుత్తమమైన మహోన్నత ఫలితములు పొందుదురని, కష్టములన్నియూ తొలగి సుఖ శాంతులు పొందవచ్చునని తెలిపిరి. మరు క్షణమే కూర్చున్న శిష్యులలో ఒకరు పైకి లేచి ఈ వాస్తు శాస్త్ర యజ్ఞాన్ని ఎలా చేయాలి అడిగిన దానికి తక్షణమే గురువు గారు స్పందించి వాస్తు అనునది ఒక నిర్మాణ ప్రక్రియ మాత్రమే. ఇది యజ్ఞము కాదు అని తెలిపిరి. శిష్యులందరూ స్వాముల వారు చెబుతున్న సంగతులను శ్రద్ధగా వినసాగారు.

వంట చేయు శిష్యులలో ఒకరు గురువు గారు కూర్చున స్థానమునకు కొద్ది దూరములో కాగడాలను వెలిగించి చీకటిని పారద్రోలు ప్రయత్నం చేశాడు. స్వాముల వారు ప్రక్కన ఇద్దరు శిష్యులు వింజామరలు పట్టుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో గాలిని స్వామి వారి ప్రక్కగా చాలా నెమ్మదిగా విసర సాగారు.

కొత్త శాస్త్రంపై విద్యార్థులకు (శిష్యులు) విపరీతమైన మక్కువ ఏర్పడినది. వెనువెంటనే వాస్తు శాస్త్రంపై ఒక్కొక్క విద్యార్థి నిలుచొని గౌరవంగా స్వాముల వారికి నమస్కరించి ప్రశ్నలను సందించ సాగారు. అన్ని ప్రశ్నలకు స్వాముల వారు ఎంతో అభిమానంతో సెలవివ్వ సాగారు.

వీధిపోట్లు కలుగజేసే శుభ, అశుభ పరిణామాల గురించి ప్రత్యేకంగా తెలుసుకోవలసిన అవసరం కలదు. ఈ వీధిపోట్లపై మాత్రమే సమగ్రంగా తెలియజేస్తూ ఒక పుస్తకం విడుదలైనది. *e-book* కూడా సిద్ధమైనది. ఇక కొనడం మీదే ఆలస్యం. ఎంత మాత్రం ఊహించని అత్యంత తక్కువ వెలకే **"వీధిపోట్లు – ఫలితములు"** *e-book* లభిస్తున్నది. *Introducery Offer* గా అతి తక్కువ ధరకు లభిస్తున్న *e-book* ను ఆలస్యం చేయక ఇప్పుడే కొనండి. ప్రింటెడ్ పుస్తకం సాగిస్తున్న అమ్మకాల వెల్లువ ఊహించలేనిది.

రచయిత : సురేష్.

1. **శిష్యుని ప్రశ్న :- గౌరవనీయ గురువు గారు వాస్తు శాస్త్ర మనగా ఏమిటి? గురువు గారి సమాధానం :- వాస్తు శాస్త్రమనగా గృహ నిర్మాణ క్రమము. ఈ క్రమము అనునది ఒక పద్ధతిగా నిర్మాణం జరిగినప్పుడు ఆ నిర్మాణము యందు నివసించు గృహస్థులు మనశ్శాంతితో వుండి అభివృద్ధిని పొందగలరు. ఈ నిర్మాణమునకు కొన్ని సూత్రములను పూర్వపు ఋషులు తెలపడము జరిగినది. వాస్తు శాస్త్రము అనగా క్రమబద్దీకరించిన నిర్మాణ పద్ధతిని వాస్తు శాస్త్రమని తెలుపుదురు. నేర శిక్షకు ఎలాగైతే శిక్షాస్మృతి కలదో అలాగే నిర్మాణ క్రమమునకు వాస్తు శాస్త్రము కలదు.**

2. **శిష్యుని ప్రశ్న :- గురువు గారు, ఈ వాస్తు శాస్త్రమును ఇంత మంది మహనీయులైన ఋషులు ఎందుకు రచించారు. ఒక్కరు వ్రాసినది చాలదా? ఇంతమంది వ్రాసిన వాస్తు శాస్త్రాలలో ఎవరి శాస్త్రాన్ని ప్రమాణికంగా తీసుకోవాలి. దయచేసి నా ప్రశ్నను అన్యదా భావించక సెలవివ్వగలరని ప్రార్థిస్తున్నాను.**

   **గురువు గారి సమాధానం :-** రామాయణ, మహాభారత గ్రంథములను ఎందరో మహర్షులు రచించినారు. ఒక్కరు రచించినచో చాలదా ఇంత మంది ఋషులు ఎందుకు రచించాలి దీనికి కారణం ఏమంటే శాస్త్ర అవగాహన ఉన్న వారు, విషయ పరిజ్ఞానం కలిగిన వారు, అనుభవము కూడిన వారు, విద్యా ప్రవీణులు, శాస్త్ర పరిణితి పొందిన వారు శాస్త్రముపై రచనలు చేయవలెను. ఎవరు రచించినా పదములు మారినా పరమార్థము మారదు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకోవాలి. సమాజ శ్రేయస్సును కోరుతూ మహామునులు రచనలు గావించారు. విషయాన్ని మనోనేత్ర దర్శనం గావించి సంగతులన్నియూ సంక్లిష్టమైన విషయములన్నింటినీ సంపూర్ణంగా సమీకరించి సాధన చేసి సమాజ శ్రేయస్సును కోరమని భవిష్యత్తు తరాల వారిని కోరారు. ఇందులో ఎవరి శాస్త్రమును ప్రాణమికంగా తీసుకున్ననూ తొందర లేదు. అయితే కొందరు మహర్షులు రచయించిన శాస్త్రాలకు విపరీతమైన జనాదరణ కలిగి వారి శాస్త్రములను ప్రామాణికముగా తీసుకొని ప్రజలు ఆచరించడము జరుగుతున్నది.

3. **శిష్యుని ప్రశ్న :- గౌరవనీయ గురువు గారు మీరు మునుపు సెలవిచ్చినట్లుగా భగవంతుని ధ్యానం చేసిననూ సమస్యల నుండి మానవుడు బయటపడి అభివృద్ధి దిశగా నడుచునని తెలిపినారు. మరి ఈ మార్గముండగా వాస్తు పాటించడం ఎందుకు? వాస్తు శాస్త్ర రీత్యా గృహ నిర్మాణము కావించి ధనమును నష్టము చేసుకునేందుకన్నా భగవంతుని ధ్యానం వల్ల మనస్సు శాంతిగనూ వుంటుంది, ధనము మిగులుతుంది కదా?**

   **గురువు గారి సమాధానం :-** :- మంచి ప్రశ్న వేశావు. భగవంతున్ని ధ్యానించడం వల్ల సమస్యలు తొలగి అన్ని విధాలా బాగు పడడం జరుగుతుందనే విషయం మనందరకూ తెలిసినదే. అయితే ఈ మార్గము కాస్త ఆలస్యమగుననే ఉద్దేశ్యముతో చాలా మంది రెండవ మార్గమైన వాస్తు శాస్త్రాన్ని నమ్ముతూ ముందుకెళ్తున్నారు. ధ్యానం చేయవలెనన్నా ఎంతయో ఓపిక సహనం, సమయం కావలసి వుంటుంది. ఈ పరుగు పందెం లాంటి ఈ కాలంలో ఇంత ఓపిక, సహనం, సమయం ఎవరికి వుంటుంది. ఇప్పుడు ప్రస్తుతము చాలా మందికి గుళిక వేసుకుంటే రోగం తగ్గిపోయేలాగా వారి సమస్యలు తీరాలంటే వాస్తు శాస్త్రమును పాటించడము మంచిదని భావించి ఆ దిశగా ముందుకెళ్తున్నారు. ఇంకొందరు మానవులు వాస్తు శాస్త్రమును నమ్మక దైవ చింతనే, దైవమునే ఆరాదిస్తూ ముందుకు వెళ్తున్నారు. వీరికి కూడా బాగా జరుగుతున్నది, అయితే ఆలస్యం కావచ్చు.

   ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయమేమంటే వీరు బాగుపడాలంటే వాస్తు శాస్త్ర సహాయము వీరికి తోడ్పాటును అందించాలి. కానీ వీరు వాస్తు శాస్త్రంను నమ్మక భగవంతున్ని నమ్మారు. దాని వల్ల **"విధి"** చేతిలోని ఒక

ఆయుధమైన పరిసర వాస్తు తన ప్రభావమును ఆ గృహస్థులపై చూపించి వారిని బాగు పర్చడము జరుగుతున్నది. ఉదాహరణకు అప్పులతో బాధ పడువారు వాస్తు శాస్త్రమును విశ్వసించక కేవలము భగవంతుని ఆరాధనను మాత్రమే సాగిస్తూ సమస్య నుంచి బయటకు వేయమని భగవంతున్ని ప్రార్థించడము జరిగినది. వారింటికి దక్షిణం వైపున ఒక ఖాళీ స్థలము పల్లమై ఉన్నది. తద్వారా అనేక బాధలకు గురి అయిన ఆ గృహస్థులు వాస్తు శాస్త్రమును దగ్గరకు రానియ్యక భగవంతున్ని మాత్రమే ఆరాదిస్తూ ప్రార్థన చేయువారు. దైవాజ్ఞ పొందిన **"విధి"** తన శక్తిలో భాగమైన పరిసర వాస్తును ఆ గృహస్థుల గృహముపై వదులును. తద్వారా అంత వరకు ఆ గృహస్థుని గృహమునకు దక్షిణం వైపుగల ఖాళీ స్థలము యందు పెద్ద భవనము నిర్మాణము జరుగును. దక్షిణము మిత్రు అయినది. తద్వారా భగవంతున్ని కొలిచిన గృహస్థుని ఆర్థిక సమస్యలన్నియూ తీరి సుఖములబడియును.

ప్రియమైన శిష్యా! గమనించితివా వాస్తు శాస్త్రం యొక్క శక్తిని. అందులకే అనుభవజ్ఞులైన కొందరు వాస్తు శాస్త్రవేత్తలు గృహస్థులకు ఇచ్చే సలహా ఏమిటంటే గృహాన్ని నిర్మించబోయే ముందు తప్పనిసరిగా వాస్తు శాస్త్ర సహాయాన్ని పొంది శాస్త్ర రీత్యా నిర్మాణమును కావించమని బోధిస్తుంటారు.

వాస్తు శాస్త్ర రీత్యా నిర్మాణము కావించిన గృహము యందు గృహస్థులు సకల సుఖములు బడియెదరు. భోగభాగ్యములతో తులతూగెదురు. అభివృద్ధి దిశగా వారి జీవనము ముందుకు సాగుతూ సమాజంలోనే గుర్తింపు పొంది కుటుంబానికి, వంశానికి మంచి పేరు తీసుకు వచ్చెదరు.

**4. శిష్యుని ప్రశ్న :- గురువర్యా నా ప్రశ్నను అన్యదా భావించక శాంతమూర్తులై నిదానముగా సమాధానము తెలుపుదురని ఆశిస్తూ మీ ఆనతి మేరకు ఈ ప్రశ్నను అడుగ సంకల్పించితిని.**

**వాస్తు శాస్త్ర రీత్యా గృహ నిర్మాణము జరిగినచో గృహస్థులు మంచి అభివృద్ధిని పొంది మనశ్శాంతి జీవనాన్ని అనుభవించెదరని సెలవిచ్చితిరి కదా. మరి అటులైన ప్రభుత్వం వారే ప్రజలకు వాస్తు శాస్త్ర రీత్యా గృహాలను నిర్మించమని తెలుపవచ్చును కదా. మరి ప్రభుత్వాలు ఎందుకు ఈ పని చేయడం లేదు. ప్రభుత్వములు ఈ పని చేసినచో ప్రజలందరూ సుఖ సంతోషాలతో కలకాలం ఆనందంగా వుందురు కదా?**

**గురువు గారి సమాధానం :-** ఆలోచింపదగిన ప్రశ్న వేసితివి నాయనా! నీకున్న ఆలోచనే ప్రభుత్వమునకు ఉన్నచో గృహస్థులు మరియు సంఘము మరియు దేశము బాగుపడును. అయితే ఇక్కడ మతలబును మనము గమనించవలెను. అది ఏమన్న ప్రభుత్వాలలో భాగమైన ప్రభుత్వాధికారులు మరియు రాజకీయ నాయకులు వాస్తు శాస్త్ర సహాయాన్ని పొంది వారి నిర్మాణములను వాస్తు శాస్త్ర రీత్యా నిర్మించుకొని సుఖ పడుతున్నారు. నీవడిగిన ప్రకారము ప్రభుత్వము తరుపున ఉత్తర్వులు వెలువడెవలెనన్నా ఎంతయో వ్యవహారములు నడుచును. మరియు ప్రతిపక్షముల వారితో గొడవలు వచ్చును. ఇంకా ఎన్నియో కొత్త సమస్యలు సృష్టింపబడును. ఇవన్నియూ ఎందుకు లెమ్మని నిమ్మకున్నారు. ఇది కేవలము ఓ అధినాయకుడు పూనుకున్నప్పుడు మాత్రమే నీ కోరిక ఫలించదగును.

**5. శిష్యుని ప్రశ్న :- గురు మహాత్మ దయచేసి ఈ ప్రశ్నకు సమాధానమివ్వండి. వాస్తు శాస్త్ర రీత్యా నిర్మాణములను కావించినచో శుభములు జరుగునను విషయము నిజమైనచో ప్రభుత్వ శాఖాలయాలను (కార్యాలయాలను) అన్నింటిని శాస్త్ర రీత్యా ఎందుకు నిర్మాణం చేయడము లేదు. శాస్త్ర సమ్మతం కాని రీత్యా నిర్మించిన నిర్మాణాలకు ఎందుకు వాస్తు శాస్త్ర రీత్యా సవరణలు కావించడము లేదు. ఇలా చేసినచో దేశమే బాగుపడును కదా?**

**గురువు గారి సమాధానం :-** సంఘ శ్రేయస్సును కోరుతూ నీవు సంధించిన ప్రశ్నకు నా మనస్సు ఆనందానికి గురి అయినది. ఇంతకుమునుపు మనము చెప్పుకున్నట్లుగానే అధినాయకుడు మరియు ఎక్కువ శాతం నాయకులు ఈ విషయంలో మొగ్గు చూపినచో మాత్రమే మీ కోరిక నెరవేరును. అంత వరకు శాస్త్ర రీత్యా నిర్మితము కాని నిర్మాణాలను పట్టించుకొను నాథుడే ఉండడు. మనకెందుకులెమ్మని నిమ్మకు నీరెత్తినట్లుగా వుంటున్నారు.

ఇంతలో ఓ శిష్యుడు వినయంగా లేచి నిలబడి గురువు గారిని ప్రశ్న అడుగబోయేంతలో ఆహారం సిద్ధమైందని వంటచేయువారు తెలపడంతో ప్రశ్న అడగడమును విరమించుకొని ప్రశ్న అడగాలా వద్దా అని గురువు గారిని చూస్తుండి పోయాడు. చిద్విలానంద స్వరూపులైన గురువు గారు అర్ధ నిమీలిత నేత్రాలతో ముందుగా ఆహారమును భుజించు నాయనా తర్వాత తీరికగా నీ ప్రశ్నను అడుగవచ్చునని తెలపడముతో ఆనందభరితుడైన శిష్య పరమాణువు గురువు గారికి నమస్కారములు చేసుకొని అటునుండి పక్కకు వెళ్లెను.

శిక్షణ పొందిన నలుగురు శిష్యులు వెంటనే ఆ ప్రాంతమును అంతయూ శుభ్రం చేయసాగారు. ఓ నలుగురు శిష్యులు కొలను దగ్గరకు వెళ్లి నీళ్లను అందుకొని రాసాగారు. ప్రతి ఒక్క పని పద్ధతిగా ముందుకు సాగుతోంది. ఎవరికి ఏమీ చెప్పుకోవడము లేదు. అందరూ తమ పనులను తామే త్వరత్వరగా చేయసాగారు. ఒక్క శిష్యుడు కూడా ఖాళీగా వుండకుండా కార్యములన్నింటినీ ఆలస్యమనునది జరుగక చేయ సాగారు. గురువు గారికి ఓ శిష్యుడు అరిటాకును తీసుకొని వెళ్లి ముందు పరచబోతే గురువు గారు వారించి రెండు ఫలములను మాత్రం తెమ్మని తెలిపి వాటిని మాత్రమే స్వీకరించారు. మరీ మరీ గురువు గారిని ఆహారమును తీసుకొమ్మని అడుగు ధైర్యం ఎవరికీ లేదు. అందరూ గురువు గారిని నమస్కరించుకొని వరుసగా రెండు వరుసల్లో కూర్చున్నారు. ఇరువురు మాత్రం వడ్డనను ప్రారంభించారు. ఒక్కరు మాత్రం ఖాళీగా ఉండి తన పని ప్రారంభించడానికి ఇంకా కొద్ది క్షణాలు వుండడంతో చేతులు కట్టుకొని గురువు గారి ప్రక్కన నిలబడ్డాడు. ఎంతో దూరం నుంచి నడక ప్రారంభించిన శిష్యులు ఆహారమును ప్రసాదంగా స్వీకరించి ముందుగా భగవంతుని ప్రార్థన గావించి అరటాకుల్లో వడ్డించిన పదార్థములను స్వీకరించ సాగారు. శిష్యులు ఆహారమును స్వీకరించు సమయానికి గురువుగారి ప్రక్కన వినయంగా నిలబడిన శిష్యుడు ఓ సంకీర్తనను పాడ సాగారు. అత్యంత శ్రావ్యంగా వినవస్తున్న కీర్తనకు ముగ్ధులైన శిష్యులు ఆహారమును ఆనందంగా స్వీకరించ సాగారు. ప్రకృతి కూడా కీర్తనను శ్రద్ధగా వింటున్నట్లుగా ఏ మాత్రం శబ్దము కావడము లేదు. చల్లటి గాలులు మాత్రం పయనిస్తున్నాయి. మనస్సు హుషారుగా వుంది. బడిలిక అనేది ఎవరికీ లేదు. ఉన్నదంతా తన్మయత్వంతో కూడిన మధురమైన భావన. అందుకే కాబోలు గురువు గారి వెంట దేశాటనకు ప్రయాణం కావాలంటే అందరూ ముందుకు దూకుతారు. భోజన కార్యక్రమాలు ముగిశాయి. క్షణం ఆలస్యం చేయక ఆహారం భుజించిన అరటాకులన్నింటిని వెంటనే ఎత్తి కాస్త దూరంగా పారవేశారు. ఆహారం భుజించిన శిష్యులలో ఇరువురు మాత్రం వడ్డించిన వారికి మరియు కీర్తన పాడిన శిష్యునికి ఆహారం వడ్డించడానికి ఉద్యుక్తులై అరిటాకులను తీసుకున్నారు. భోజనం ముగించిన శిష్యుల్లో ఒకరు ఇంకొక కీర్తనను చెవులకింపుగా ఆలపించ సాగాడు. అందరూ కూర్చొని భోజనము చేయాలి ఇది గురువాజ్ఞ మరియు భోజనము చేయు సమయంలో కీర్తనను ఆలపించాలి. కీర్తనను వింటూ ఆహారమును భుజించినచో ఆ ఆహారము అమృత తుల్యమవుతుందని ఉత్తమమైన ఫలితాలను ఒసంగునని, జ్ఞాన వృద్ధి అని గురువు గారి ఆజ్ఞ. (ఈ విధానమును నేటికీ ఉత్తరాది మఠం, రాఘవేంద్రస్వాముల మఠం, వ్యాసరాజమఠం వారు పాటిస్తున్నారు గమనించవచ్చును). కూర్చున్న వారి భోజన కార్యక్రమము కూడా ముగిసినది.

సమయము ఎలా గడుస్తున్నదో తెలియడం లేదు. మొదటి జాము ప్రారంభానికిముందే గురువు గారికి శుస్రూషలు చేయు కొరకు పోటీ పడ సాగారు. అవకాశం చిక్కని వారు నిరాశతో వెనుతిరిగి అందరికి పడకలను సిద్ధం చేయ సాగారు. పడకలన్నీ సిద్ధమయ్యాక గురువు గారి ఆజ్ఞ మేరకు అందరూ నిద్రకు ఉపక్రమించారు. ఇరువురు మాత్రం ఆశ్రమ వాసుల రక్షణ కోసం చేత దివిటీలు పట్టుకొని పహారా కాయ సాగారు.

రెండవ జాము ముగిసిన తోడనే వంతులు మార్చుకున్నారు. చల్లటి గాలికి, ఆహ్లాదకరమైన వాతావరణానికి అందరి మనస్సులు, శరీరము సేద తీరి తృప్తిగా శయనించారు. వేకువజామునే అందరూ నిదురలేచి కొలనుగట్టుకు వెళ్ళి స్నానపానాలు అన్నియూ ముగించుకొని పాటపఠనం కోసం గురువు గారి చుట్టూ చేరారు. గురువు గారి ముందుర నాలుగు వరుసల్లో కూర్చున్న శిష్యులు భక్తి శ్రద్ధలతో గురువు గారిని నమస్కరించుకుంటూ దైవ ప్రార్థనలు చేయ సాగారు. ఆశ్రమ వాసులందరూ దైవ ప్రార్థనలు ముగించిన తోడనే రాత్రి చెప్పుకున్నటువంటి సంగతులను తలచుకో సాగారు.

శిష్యుల మనోగతాన్ని తెలుసుకున్న గురువులు వాస్తు శాస్త్ర రహస్యాలను చెప్పడానికి ఉద్యుక్తులయ్యారు. మనస్సులో అనుకునే విషయాలు గురువు గారు ఎలా తెలుసుకుంటారో తెలియని శిష్యులు అబ్బుర పోయి మనస్సులోనే గురువు గారి శక్తిని అభినందించి వినయపూర్వకంగా నమస్కరించుకొని ఎవరో చెప్పినట్లుగా అందరూ చప్పట్లు కొట్టారు.

శోభాయమానంగా ప్రకృతి పరవశాన్ని తృప్తినిండిన హృదయంతో ఆనందభరితులైన ఆశ్రమ వాసులు ఆశ్చర్యపోతూ ఆ స్థల మహాత్యానికి ఆచ్చెరువొందారు.

రెండు నిమిషాలు గురువు గారు మౌన ముద్రను దాల్చారు. తర్వాత ముందు రోజు రాత్రి ప్రశ్నలు అడుగుతూ విరమించుకున్న శిష్యున్ని దగ్గరకు పిలిచి ప్రశ్నలు అడుగవలసిందిగా కోరారు. ఆశ్చర్యపోయిన ఆ శిష్య పరమాణువు గురువు గారి పాదాలకు శిరస్సు వంచి నమస్కారాలు చేసుకుంటూ ఇటుల ప్రశ్నను సంధించెను.

**6. శిష్యుని ప్రశ్న :- గురు మహేశ్వరా! ఈ వాస్తు శాస్త్రమనునది ఎవరికి పని చేయును. మగ వారికా, ఆడ వారికా, పిల్లలకా, వృద్ధులకా, ఎవరికి, దయచేసి సమాధానమును తెలుపగలరు.**

**గురువు గారి సమాధానం :-** మంచి ప్రశ్న వేశావు. వాస్తు శాస్త్రమనునది గృహస్థులందరిపై పని చేయును. ఆడా, మగా, పిల్లా, పెద్దా అను తేడా వాస్తు శాస్త్రమునకు లేదు. గృహము యందు ఎవరెవరు వుందురో వారందరిపై వాస్తు తన ప్రభావమును చూపించును.

**7. శిష్యుని ప్రశ్న :- గురు సర్వోత్తమా! వాస్తు శాస్త్రమును హిందూ ఋషులు రచయించినారు కదా! ఈ వాస్తు అనునవి హిందూవులకు మాత్రమే పని చేయునా? లేదా ఇతర మతస్థులపై కూడా దీని ప్రభావము వుండునా?**

**గురువు గారి సమాధానం :-** ప్రజ్ఞాశాలివి. శాస్త్రమనునది, అది ఏదైననూ కానీ ఆ శాస్త్రమునకు వీరు, వారు, ఈ మతస్థులు, ఆ మతస్థులంటూ ఉండదు. మురికంటిన మానవునికే మతము కానీ, దైవమునకు, శాస్త్రమునకు మతము లేదు. మతము మూఢుల అభిమతము.

**8. శిష్యుని ప్రశ్న :- గురుబ్రహ్మ! వాస్తు శాస్త్రము తన ప్రభావాన్ని కేవలము మన దేశము మీదనే చూపునా లేక ఇతర దేశాలలో కూడా తన ప్రభావమును చూపించునా?**

**గురువు గారి సమాధానం :-** ముందుగా మనము చెప్పుకున్నట్లుగా శాస్త్రమునకు హద్దులు, సరిహద్దులు అంటూ లేవు. భారతదేశమునకే కాక ఏ దేశములోని గృహాల యందైనా శాస్త్రము పని చేయును. ఇంకా స్పష్టముగా తెలుపవలెనన్న భారతదేశము, ఇతర దేశాలు అను స్పృహ శాస్త్రమునకు వుండదు. అందువల్ల ఏ దేశస్థులైననూ ఈ శాస్త్రమును నిరభ్యంతరంగా ఆచరించవచ్చును. మనశ్శాంతిని పొందవచ్చును.

**9. శిష్యుని ప్రశ్న :- గురు మహేశ్వరా! వాస్తు అంటే ఏమేమి కలిసి వుంటాయి. ఏం కలిస్తే వాస్తు అవుతుంది.**

**గురువు సమాధానం :-** ఇప్పటికి అసలైన ప్రశ్న నీవు సంధించావు. దిక్కులు, మూలలు, ద్వారముల, నడకలు, హెచ్చు పల్లములు, పరిసరాల పరిణామములు కల గలిసినదే వాస్తు.

**10. శిష్యుని ప్రశ్న :- దిక్కులు, మూలలు, హెచ్చు పల్లములు, పరిసరాల పరిణామముల గురించి వివరించ ప్రార్థన?**

**గురువు సమాధానం :-** దిక్కులు నాలుగు. తూర్పు, పశ్చిమము, ఉత్తర, దక్షిణములు. మూలలు నాలుగు. ఈశాన్యము, ఆగ్నేయము, నైరుతి, వాయవ్యము. ఇక హెచ్చు పల్లములన్న, గృహము యందు స్థలములో లేదా నిర్మాణములో పల్లము కలిగి వుండడము లేదా మిట్ర (ఎత్తు) కలిగి వుండడము గృహము బయట ఇదే విధానముగా వుండడమును హెచ్చు తగ్గులు అందురు. ఇక పరిసరాల పరిణామములు అనగా పరిసర వాస్తుగా చెప్పబడును.

**11. శిష్యుని ప్రశ్న :- పరిసరవాస్తు అనగానేమి? ఇందులో ఏమేమి వుండును?**

**గురువు సమాధానం :-** గృహము దాటి వెలుపల కలిగిన వాస్తు పరిణామములను, ప్రభావములను, క్రమములను పరిసర వాస్తుగా చెప్పబడును. గృహము యందు వుండు వాస్తు ప్రభావమును గృహ వాస్తు అనియు, గృహము బయట వుండు వాస్తు ప్రభావమును పరిసర వాస్తు అనియు చెప్పబడును. ఈ పరిసర వాస్తులో వీధులు, వీధిపోట్లు, గృహము బయట హెచ్చుతగ్గులు, కాలువలు, సరస్సులు, కొలనులు, నదులు, మైదానములు, భారీ భవంతులు, ఎత్తైన నిర్మాణములు, కొండ గుట్టలు తదితరములు.

**12. శిష్యుని ప్రశ్న :- గురువర్యా! వాస్తు పాటించమని మీరు తెలిపితిరి. వాస్తు రీత్యా నిర్మాణములు కావించినచో శుభములు కలుగునని చెప్పితిరి. మరి పరిసర వాస్తును ఎలా పాటించాలి. గృహము యందలి వాస్తును అయితే పాటించగలము. పరిసర వాస్తును ఎలా పాటించాలో దయచేసి తెలియజేయగలరు.**

**గురువు గారి సమాధానం :-** మహాద్భుతమైన ప్రశ్నను సంధించినందులకు పరిమానంద భరితుణ్ణి అవుతూ నీ ప్రశ్నకు సమాధానమును తెలుపుదును. పరిసర వాస్తును పాటించవలెనన్న సులభ సాధ్యం కాదు. ఎంతయో కష్టంతో కూడిన పని ఇది. మేధావులు, అనుభవజ్ఞులకు మాత్రమే ఈ పరిసర వాస్తుపై పూర్తీ అవగాహన వుండును. ఉదాహరణకు గృహమునకు తూర్పు వీధి బాగా ఎత్తుగా ఉండి, గృహము పల్లముగా వున్నచో గృహస్థులు సుఖ జీవనాన్ని అనుభవించడం కష్టం. దీనికి నివారణ చేయవలసి వుంటుంది. ముందు ముందు నీవు అడిగిన ప్రశ్నకు పూర్తీ సమాధానమును పొందెదవు. ప్రస్తుతము పరిసరాల వాస్తు గురించి ఇంకాస్త విపులంగా తెలుసుకోవడము మంచిది. సావధానంగా ఆలకించండి.

వాస్తులో పరిసరాల వాస్తుకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఒక్కోసారి గృహము వాస్తురీత్యా నిర్మించుకున్నను, పరిసరాల వాస్తు సరైనదిగా లేనట్లయితే ఆ గృహమునందలి నివసించువారు ఉత్తమ ఫలితాలు పొందడం

కష్టము. ఈ పరిసరాలవాస్తు ఎంతో అనుభవజ్ఞుడైన వాస్తు సిద్ధాంతి మాత్రం చక్కగా తెలుపగలడు. నా అనుభవములో పరిసరాల వాస్తు సరిగా లేకుండా గృహము మాత్రము వాస్తురీత్యా నిర్మించుకున్న చాలా కొన్ని గృహముల యందలి యజమానులు దెబ్బతినడం గమనించడమైనది.

పరిసరాల వాస్తు అంటే ఏమిటి ? మన ఇంటి ప్రహారీ తరువాత బయట స్థలముపై ఉన్న శుభ, అశుభ వాస్తు ప్రభావములను పరిసరాల వాస్తు అంటారు. ఒక్క మాటగా చెప్పాలంటే ప్రతి స్థలముపై వాస్తు ప్రభావము ఉంటుంది. దానిని ఆనుకున్న గృహాలపై ఆ ప్రభావము తప్పనిసరిగా ఉంటుంది. ఒకవేళ పరిసరాల వాస్తు అశుభకరంగా ఉన్నప్పుడు మన గృహముయందలి వాస్తు సరిగా లేకపోయినట్లయితే పది సంవత్సరాలలో ఏర్పడే నష్టము ఒక్క సంవత్సరములోనే ఏర్పడుతుంది. అదే పరిసరాల వాస్తు సరిగా లేకుండా మన గృహము మాత్రము వాస్తురీత్యా నిర్మించు కున్నట్లయితే జరుగబోయే నష్టాన్ని ఎంతో ఎక్కువ కాలంపాటు ఆపేశక్తి ఉంటుంది.

ఒకవేళ మన గృహమునకు మంచి వాస్తు పట్టు ఉన్నట్లయితే పరిసరాల వాస్తు సరిగా లేకపోయినా నష్టాలను ఆపుతూ లాభాల దిశగా మన గృహము ముందుకు సాగే అవకాశం చాలా ఎక్కువ. ఈ విషయంగా ఇంకా విపులంగా సంపూర్ణంగా సంభాషించుకుందాము. పరిసరాల వాస్తు గురించి తెలుసుకొనే ముందుగా పంచభూతాల గురించి తెలుసుకోవలసి ఉంటుంది. ఈ పంచ భూతాల సమపాళ్ళ సాన్నిహిత్య రూపమే వాస్తు మరియు పరిసర వాస్తు. అంతటి గొప్ప ప్రాధాన్యతను పంచభూతాలు వాస్తు విషయంలో ఆక్రమించాయి. పంచభూతాల సమపాళ్ళ నిర్మాణం లేనిదే వాస్తు, పరిసరవాస్తు లేదు. అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్త ఒక గృహమును మరియు గృహ పరిసరాలను గమనించగానే ఆ ఇంటివారి జాతకాన్ని చెప్పే పరిజ్ఞానాన్ని కలిగిఉంటాడు. భవిష్యత్తులో ఆ ఇంటి వారికి జరుగబోయే పరిణామాలను కూడా చెప్పగలిగే పరిజ్ఞానాన్ని కలిగిఉంటాడు.

పరిసర వాస్తు సరిగా ఉండి గృహ వాస్తు కూడా సరిగా ఉంటే వారికి పట్టిందల్లా బంగారమే. గృహస్తులు ఈ విషయంగా ఒకసారి బాగా ఆలోచించుకుని మంచి పరిజ్ఞానము కలిగిన వాస్తు సిద్ధాంతిద్వారా మీ గృహమును పరిశీలింప జేయించుకుంటే అన్ని విధాలా గృహస్తులు సంతోషంగానూ, మంచి అభివృద్ధిని, ఆనందాన్ని పొందగలరు. వీరి పిల్లలు మంచి అభివృద్ధిలోకి రాగలరు. అందుకే మంచి పరిజ్ఞానము గల వాస్తు శాస్త్రవేత్త ముందుగా గృహమునకు వచ్చినప్పుడు తన పరిశీలనలలో ముఖ్య భాగంగా పరిసర వాస్తును గమనించడం జరుగుతుంది. చాలామంది వాస్తు శాస్త్రజ్ఞులు గృహ పరిసర వాస్తును గమనించకనే ఇంటి వాస్తును చెప్పడం జరుగుతున్నది. ఇది పూర్తిగా తప్పు. అందువల్లనే రాత్రిళ్ళు వాస్తు చూడకూడదని పెద్దల ఉవాచ.

సమగ్ర వాస్తు సారాంశ గ్రంథం, నవీన వాస్తు శాస్త్ర రహస్యాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, కుటుంబ సభ్యుల మధ్య ఐక్యత ఇత్యాది ఎన్నో విషయాలు పొందుపరచిన **"శుభవాస్తు"** పుస్తకమును చదివారా! మేధావులను సైతం ఆలోచింపజేసినటువంటిది ఈ పుస్తకం. వాస్తు శాస్త్ర పుస్తక ప్రపంచంలోనే ఎన్నో సంవత్సరాల తరువాత విడుదలైననూ తలమానికంగా నిలిచి ఊహించని అమ్మకాలను తన స్వంతం చేసుకొని, రికార్డు బ్రద్దలు కొట్టిన **"శుభవాస్తు"** పుస్తకమును ఆలస్యం చేయక ఈ దినమే కొనండి. అతి స్వల్పమైన ధరకే *e-book* ను మీకు అందుబాటులో ఉంచడమైనది. –రచయిత : సురేష్.

**13. శిష్యుని ప్రశ్న :- రాత్రిళ్లు వాస్తును ఎందుకు చూడరాదు?**

**గురువు సమాధానం :-** రాత్రిళ్లు వాస్తును చూడరాదని పూర్వపు ఋషులు శాసించారు. కారణమేమిటంటే చీకటిలో నిర్మాణము సరిగా కనిపించదు. మరియు పరిసరాల వాస్తును ఏ మాత్రమూ అంచనా వేయడానికి వీలుకాకపోవచ్చును. కావుననే రాత్రిళ్లు వాస్తు చూడరాదని కట్టడి చేశారు. రాత్రిళ్ళు పరిసరాలు వెలుగులేని కారణంగా సరిగా కనిపించవు. కావున ఎన్నో పొరపాట్లు జరిగే అవకాశం ఉంటుంది. అందువల్లనే రాత్రిళ్ళు వాస్తు చూడరాదని కట్టడి చేశారు. ఈ మాట చెప్పితే వినరని, ఓ నమ్మకము మరియు మూఢనమ్మకము కింద రాత్రిళ్ళు వాస్తు చూడరాదనే నిబంధనను ఏర్పరచారు.

**14. శిష్యుని ప్రశ్న :- ఈ వాస్తును ఎవరు చూడవచ్చు? ఎవరు చూడరాదు?**

**గురువు సమాధానం :-** వాస్తు శాస్త్రము అనునది సాగరసమము. నేడు చాలా మంది ప్రబుద్ధులు వాస్తులో నాలుగు విషయాలు తెలిసిన తోడనే వాస్తు శాస్త్రవేత్తలమంటూ, వాస్తు సిద్ధాంతులమంటూ సమాజంలో బయలుదేరారు. తెలిసీ తెలియని మిడిమిడి జ్ఞానంతో ప్రజలను ముప్పు తిప్పలు పెట్టి అనేక బాధలకు గురి చేస్తున్నారు. ఇది నిజంగా క్షమించరాని తప్పిదము. ప్రజలను ఎప్పటికీ తప్పుదారి పట్టించరాదు. తెలియనప్పుడు అక్కడ నుంచి తప్పుకోవడము ఉత్తముల లక్షణము. అన్నీ తెలిసినట్లుగా మాట్లాడడము వల్ల మోసగాడితో సమానముగా తోచును. గౌరవము కాపాడుకోవలెనన్న విషయము తెలియని చోట బయటకు వెళ్లుట క్షేమకరము. ప్రజల క్షేమమును దృష్టిలో ఉంచుకొని వాస్తు శాస్త్రంపై అవగాహన లేని వారు ఈ విధానమును పాటించవలెను.

వాస్తు శాస్త్రంలో నిష్ణాతులైన వారు, అనుభవము ఎక్కువుగా పొందిన వారు, ఫలితాలను సక్రమముగా ఇచ్చు వారు మాత్రం వాస్తు శాస్త్రమును తెలుపుటకు అర్హులు. వీరు మాత్రమే ప్రజల లోగిళ్లను గమనించవచ్చును. శాస్త్ర రీత్యా నిర్మితం కాని గృహాలను శాస్త్ర రీత్యా సవరించుకొమ్మని సవరణలను గృహస్థులకు తెలుపవచ్చును. వీరు తక్క ఇతరులు వాస్తు శాస్త్రమును ప్రజలకు బోధించుట మరియు గృహములను పరిశీలించుట శ్రేయస్కరం కాదు.

**15. శిష్యుని ప్రశ్న :- గురువర్యా! ప్రజల నుంచి ధనమును పుచ్చుకొని శాస్త్రమును తెలుపుట మంచిదా? లేక శాస్త్రము ప్రజలకు ఉచితంగా తెలుపవలెనా? ఈ రెండింటిలో ఏది సరైన విధానము.**

**గురువు సమాధానం :-** చక్కటి ప్రశ్నను వేశావు. పూర్వ కాలము నుండియే రాజులకు, ధనవంతులకు వాస్తు శాస్త్రవేత్తలు వాస్తు సలహాలను ఇచ్చెడి వారు. ఇందుకు గానూ వారు రుసుములను పొందెడి వారు. ఆ కాలము నందు ఏ విషయము అయిననూ దర్మబద్ధముగా చేయువారు. ధనము తీసుకొని వాస్తు చూసినా, ధనము తీసుకోకుండా ఉచితంగా వాస్తు చూసినా రెండూ ఒకటే. అయితే ఇక్కడ ముఖ్యంగా ఒక విషయమును పరిగణనలోకి తీసుకోవలెను.

అది ఏమిటనగా ఉచితంగా వాస్తు చూడు వాస్తు శాస్త్రవేత్తలు మరియు ధనము పుచ్చుకొని వాస్తు చూడు వాస్తు శాస్త్రవేత్తలు ఎవరైనా కానీ మంచి ఫలితములు మాత్రం ఇవ్వవలసి వుండును. శాస్త్రంపై సరియైన అవగాహన లేనప్పుడు ఫలితములు శుభకరముగా వుండవు. ధనం పుచ్చుకొని జ్యోతిష్యమును తెలుపుట తప్పు అని శాస్త్రములలో చెప్పబడినది. కానీ ధనము పుచ్చుకొని వాస్తు శాస్త్రమును ప్రజలకు

తెలుపుట తప్పు అని శాస్త్రము నందు తెలుపబడలేదు. నేడు కొందరు కేవలము ధన సంపాదన కొరకే వాస్తు శాస్త్రవేత్తల అవతారము ఎత్తి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ నిజమైన వాస్తు శాస్త్రవేత్తలకు చెడుపేరు ఆపాదిస్తున్నారు. వీరి వల్లనే ఎంతో కీర్తి ప్రతిష్టలను కలిగిన గొప్ప వాస్తు శాస్త్రవేత్తలు కూడా అప్పుడప్పుడు ప్రజల నుంచి హేళనకు గురి కావలసి వస్తుంటుంది.

సూర్యుడు నడి నెత్తిమీదకు రావడంతో మధ్యాహ్న భోజనములను ముగించుకొని కాసేపు విశ్రమించి గుడారాలన్నింటిని తొలగించుకొని ప్రయాణం మొదలు పెట్టి కొండ గుట్టలు దాటి ఆశ్రమ వాసులందరూ దూర ప్రయాణం కావించి చీకటి పడు సమయానికి మంచి నీరు ప్రవహిస్తున్న ఓ యేటి గట్టున గురువు గారి ఆజ్ఞ మేరకు గుడారాలు వేసుకొని భోజన కార్యక్రమాలు ముగించుకొని కాసేపు విశ్రమించి గురువు గారి చుట్టూ చేరి వాస్తు శాస్త్రంపై ఇంకాస్త అవగాహన కలగాలని మాకింకా ఎన్నియో ప్రశ్నలు ఉదయిస్తున్నాయని, వాటన్నింటికి సమాధానములు తెలుపవలెనని గురువు గారిని కోరారు.

అంతట మహర్షుల వారు వినయభూషితులైన తన శిష్యులను ఆనందంగా వీక్షించి వాస్తు శాస్త్రంపై ప్రశ్నలను అడుగవలసిందిగా తెలపడంతో చివరి వరుసలో గల మూడవ శిష్యుడు ఓ ప్రశ్నను వేశారు.

**16. శిష్యుని ప్రశ్న :- గురువర్యా! గృహస్థుల నుండి వాస్తు శాస్త్రవేత్త ఎంత రుసుమును ఆశించవచ్చు?**

**గురువు సమాధానం :-** గృహస్థుల శక్తి మేరకు మరియు వాస్తు శాస్త్రవేత్త యొక్క సంతృప్తి మేరకు రుసుములు ఎంతైననూ ఇవ్వవచ్చును. ఇందుకు ఒక పద్ధతి అంటూ ఎక్కడా గోచరించలేదు. అయితే ధర్మమును పాటించడము సరైన విధానము. ఉన్న వారు లేని వారు అనే విషయాన్ని దృష్టిలో వుంచుకోవాలి.

**17. శిష్యుని ప్రశ్న :- వాస్తు శాస్త్రంపై మాకు అవగాహన కలుగజేయండి?**

**గురువు సమాధానం :-** వాస్తు శాస్త్రంలో ముందుగా తెలుసుకోవలసిన విషయాలు దిక్కులు మరియు మూలలు

వాస్తు శాస్త్రంలో అత్యంత ప్రాధాన్యత సంపాదించుకున్నవి దిక్కులు. దిక్కులు నాలుగు.

1. తూర్పు 2. పడమర 3. ఉత్తరం 4. దక్షిణము

సూర్యోదయం సమయంలో సూర్యునికి మనం ఎదురుగా నిలబడి అనగా మనము సూర్యుణ్ణి చూస్తుండాలి. అప్పుడు మనము చూస్తునది తూర్పుదిక్కు. అనగా సూర్యుడుదయించు స్థానాన్ని తూర్పు దిక్కుగా భావించుకోవాలి. మన వీపు భాగాన్ని అనగా మన వెనుక భాగాన్ని పశ్చిమ దిక్కుగా భావించాలి. మన ఎడమచేతివైపు భాగాన్ని ఉత్తర దిక్కు, కుడి చేతి వైపు భాగాన్ని దక్షిణ దిక్కుగా భావించాలి. ఇప్పుడు మూలల గురించి తెలుసుకుందాము.

ఈశాన్య మూల ఉత్తరము మరియు తూర్పు రెండూ కలిసిన ప్రాంతం.

ఆగ్నేయ మూల తూర్పు, దక్షిణ దిక్కులు రెండూ కలిసిన ప్రాంతం.

వాయువ్య మూల ఉత్తర, పశ్చిమ దిక్కులు రెండూ కలిసిన ప్రాంతం.

నైఋతి మూల పశ్చిమ, దక్షిణ దిక్కులు రెండూ కలిసిన ప్రాంతం.

చాలామంది అష్టదిక్కులను (8 దిక్కులు) మాత్రమే గుర్తిస్తారు. అయితే ఇక రెండు దిక్కులు ఉన్నాయి. దశదిశలు అంటారు. అవియే ఆకాశం, క్రింది భాగం భూమి.

ఆకాశం మరియు భూమి ఇవి రెండు దిక్కులు. మొత్తం పది దిక్కులు. **దశదిశలు**. అనగా ఈశాన్యం, తూర్పు, ఆగ్నేయం, దక్షిణం, నైఋతి, పడమర (పశ్చిమం) , వాయవ్యం, ఉత్తరం, భూమి, ఆకాశం.

ఒక్కొక్క దిక్కును మరియు ఒక్కొక్క మూలను ఒక్కొక్క గ్రహము ఆక్రమిస్తుంది. మరియు ఆ గ్రహ ప్రభావము ఆ దిక్కుపై ఉంటుంది. నలు దిక్కులు, నాలుగు మూలలు కలిపి 8, అయితే గ్రహాలు 9. ఇక 1 గ్రహం మిగిలిపోవును. అదియే కేతువు. ఇది గురుగ్రహముతో పాటుగా ఈశాన్య భాగమునందు నిలుచును. అందుకే జ్యోతిష శాస్త్రరీత్యా కూడా ఈశాన్యమును పెంచమని తెలుపుతారు. గురువుతోపాటు కేతువు వున్నందువల్ల ఈశాన్యము పెంచవలెనని జ్యోతిష శాస్త్రములో వున్నది.

అలాగే వాస్తు శాస్త్రరీత్యా కూడా ఈశాన్యము తప్పనిసరిగా పెరగడం చాలా మంచిది.

**18. శిష్యుని ప్రశ్న :- ఈశాన్యము గురించి వివరంగా తెలుప కోరినాను?**

**గురువు సమాధానం :-** ఈశాన్య భాగమునకు (మూల) గ్రహాధిపతి బృహస్పతి అనగా గురువు, దేవతలకు గురువు మరియు కేతువు (జ్యోతిషశాస్త్ర రీత్యా రాహువు ఉన్న ఎదురింటిలో కేతువు ఉండును అనగా మేషమునందు రాహువు ఉన్నచో, తుల యందు కేతువు ఉండును. ఇరువురు ఒక ఇంటిలో ఉండటం అసంభవము. అందువల్ల గ్రహము అనునది జ్యోతిష శాస్త్రమునకు సంబంధించినది. కావున ఈశాన్యము దిక్కుకు గురువుతో పాటుగా కేతువును చూపించడం జరిగినది. కావుననే జ్యోతిష శాస్త్ర రీత్యా రెండు గ్రహములు ఒక ఇంట ఉన్నందువల్ల రెండు గ్రహములకు కావలసిన స్థలము ఇవ్వవలసి ఉంటుంది. తద్వారా తప్పనిసరిగా ఈశాన్యమును పెంచవలసి ఉంటుంది. అయితే వాస్తుశాస్త్ర రీత్యా నైఋతినందు రాహువు మరియు కేతువులను చూపిస్తారు. ఈ విషయమును మరీ మరీ గమనించవలసినదిగా నా (ప్రార్థన) పాలకుడు అత్యంత శక్తిమంతుడైన సర్వేశ్వరుడు, ముక్కంటి, నీలకంఠుడు, పిలిస్తే పలికేవాడు, భోళాశంకరుడు, ఉమాపతి. వాహనము నందియై ఉన్నది.

**19. శిష్యుని ప్రశ్న :- ఈశాన్య భాగము యొక్క సత్ఫలితాలను తెలుపగలరు.**

**గురువు సమాధానం :-** ఈశాన్యము శుభముగా ఉన్నచో అనగా ఈశాన్యము పెరగడము, ఈశాన్యము పల్లము కావడము తదితరములు ఉన్నచో సకల సంపదలు, నిత్యానందము, మహా అభివృద్ధి, ఆరోగ్యము, ఇంట కళకళ, అదృష్టము, సంతతి అత్యంత త్వరగా అభివృద్ధిలోకి రావడం, మగ సంతానం, ప్రయోజకత్వము కలిగిన కుమారులు.

**20. శిష్యుని ప్రశ్న :- ఈశాన్య భాగము నుంచి దుష్ఫలితములు ఏవైనా వున్నాయా?**

**గురువు సమాధానం :-** ఈశాన్యము వల్ల దుష్ఫలితాలంటూ ఏమీ వుండవు. అయితే ఈశాన్యము కోత పడడం మరియు బరువు ఉండడం, తగ్గిపోవడం, మూసుకొని ఉండడం తదితర కారణముల వలన ఇంట అనారోగ్యాలు, మందులచే బాగుపడని రోగాలు అనగా గుండెపోటు, క్యాన్సరు తదితర రోగాలు, వంశనాశనము, ఆర్థిక పరిస్థితి నాశనమవడం, సంతతి లేకపోవడం, ఇతరులు దత్తుకు రావడం, సంతానమున్నా అప్రయోజకులై ఉందురు. పనికిరాని పనులకై ప్రాకులాడి ధననష్టం పొంది చెడుపేరు సంపాదించుకుందురు. త్వరగా పెళ్ళిళ్ళు కావు. పిల్లలకు భయంకర వ్యాధులు రావడం ఇతరత్రా దుష్ఫలితాలు సంభవం.

**21. శిష్యుని ప్రశ్న :- తూర్పు భాగము గురించి తెలపండి.**

**గురువు సమాధానం :-** తూర్పు దిశకు గ్రహాధిపతి సూర్యుడు, పాలకుడు ఇంద్రుడు, వాహనము ఐరావతము అనగా ఏనుగు. తూర్పు భాగమునకు పాలకుడైన ఇంద్రుడు దేవతలకు అధిపతి. అనగా ఆధిపత్యము. కీర్తి, యశస్సు, గౌరవము, అధికారము.

**22. శిష్యుని ప్రశ్న :- తూర్పు భాగము యొక్క సత్ఫలితాలను తెలుపగలరు.**

**గురువు సమాధానం :-** తూర్పు భాగము చక్కగా ఉండి ఏ వంకర, టింకర లేక పల్లమై ఉన్నచో ఆ ఇంట నివశించువారికి ఆధిపత్యము, కీర్తి, గౌరవము, అధికారము ప్రాప్తించును. ధనము, యశస్సు నిండు కుండవలె ఉండును. సంఘమునందు ఈ ఇంటివారికి మంచి పేరు కలిగి పెద్దరికము నిలబడును. వీరి మాటకు ఒక గుర్తింపు సమాజమందు లభించును. చేస్తున్న ఉద్యోగము నందు మంచిపేరు రావడం, ఇతర ఉద్యోగస్తులు వీరికొక ఉన్నతమైన ఆసనం లభింపచేయడం అనగా ఓ చక్కటి గుర్తింపు లభించడం, వచ్చిన ప్రజలను లంచాలకై ఇబ్బందులకు గురి చేయకుండా వారి పనులు సక్రమముగా కావించి వారి అభిమానాన్ని చూరగొనడం, వీరి పనులకు ఇతరులు ఆత్రుతగా ముందుకు వచ్చి సహాయపడటం, అనుకున్న సొమ్ము త్వరగా రావడం జరుగును. ఆరోగ్యము బాగా ఉండును. జీవితము సంతృప్తిగా జరుగును. గృహము వైభవముగా ఉండును, మరియు ఇతరత్రా శుభకరమైన పరిస్థితులు ఉండును.

**23. శిష్యుని ప్రశ్న :- తూర్పు భాగము యొక్క దుష్ఫలితాలను తెలుపగలరు.**

**గురువు సమాధానం :-** తూర్పు మెరక కలిగి ఉన్నచో, పశ్చిమ భాగముకన్నా తూర్పు భాగము తక్కువగా ఉన్న యెడల, ఇతర దోషాల వల్ల శత్రుత్వము పెరుగును. వైభవము నశించును. సంపదకు, ఉన్న ఐశ్వర్యమునకు భంగము వాటిల్లును. దుర్వ్యసనాలు, ఆస్థులు అమ్ముకోవడం, దుష్ప్రవర్తనలు, చెడు వారితో స్నేహాలు, అడ్డదిడ్డమైన ఆలోచనలు, సంఘవ్యతిరేక కుట్రలు, చెడ్డపేరు, ఇంట పెద్దవారికి ఉన్న మంచి పేరును నాశనం చేయడం, మానసిక ఆశాంతి, అనారోగ్య కారణంగా ఆసుపత్రుల చుట్టూ తిరగడం, ఆస్థులు ఇతరులకు సంక్రమింపచేయడం, వ్యభిచారం చేయడం, పిల్లలు చేయు గలాటలలో దూరి పెద్ద గలాటలకు దారి తీయడం, వ్యవహారములు ఎక్కువ అవడం, పంచాయితీ లలో మాట నిలబడకపోవడం, వ్యభిచారిణులను ఇంటకు పిలుచుకు రావడం అది ఇతరులు గమనించి అవమానం పొందడం, ఉద్యోగం భ్రష్టుపట్టడం, సస్పెన్షన్‌కు గురి కావడం, లాటరీల చుట్టూ తిరగడం, ఉన్న సొమ్ము తగులబెట్టడం, ఇల్లరికపు అల్లుళ్ళు రావడం, వారు చేయు పనులు నచ్చక ఇంట వ్యవహారములు రావడం ఇతరత్రా దుష్పరిణామములు సంభవించును.

**24. శిష్యుని ప్రశ్న :- ఆగ్నేయ భాగము గురించి తెలుపగలరు.**

**గురువు సమాధానం :-** ఆగ్నేయమూలకు గ్రహాధిపతి శుక్రుడు, పాలకుడు అగ్నిదేవుడు, వాహనము మేక. శుక్రుడు (రాక్షస గురువు). రాక్షసులకున్న వేగము, పాలకుడైన అగ్నిదేవునికి ఉన్న శక్తి ఈ ఆగ్నేయమునకు ఉన్నది. అందువలననే ఆగ్నేయమూలతో అతి పనికిరాదు. అన్ని మూలలు దిక్కులకన్ననూ అత్యంత సూక్ష్మంగా ఆగ్నేయ దిక్కును చూసుకొనవలసి ఉంటుంది. ఏ మాత్రము పొరపాటు చేసినా విపరీతమైన పరిణామములు సంభవిస్తాయి. తస్మాత్ జాగ్రత్త!

**25. శిష్యుని ప్రశ్న :- ఆగ్నేయ భాగము యొక్క సత్ఫలితాలను వివరించగలరు.**

**గురువు సమాధానం :-** ఆగ్నేయభాగము ఏ దోషము లేకుండా చక్కగా ఉన్నచో ఆ ఇంట సంసార సుఖము, కీర్తి విలాసవంతమైన జీవితము, పనులు త్వరగా జరగడం అనగా అనుకున్న పనులు అనుకున్న విధముగా జరగడం, మగవారికి కోపం లేకుండా శాంతస్వరూపులై ఉండటం, కొట్లాటలకు దూరంగా ఉండడం, ఏదో ఒక కళయందు ఆధిపత్యము, పెళ్ళిళ్ళు త్వరగా జరగడానికి అనుకూలము పవిత్రత, భార్యాభర్తల మధ్య అనుబంధము, ఇంటి

యజమానురాలు సుఖపడడం, ఆనందంగా గడపడం, కుమారులు (రెండవ) అభివృద్ధిలోకి రావడం, దొంగ తనములు జరుగకుండా భద్రతా భావం లభించడం, ఇంటికి వచ్చిన అతిథులకు చక్కటి అతిథి మర్యాదలు లభించడం, తద్వారా ఇంట స్త్రీకి ఓ గుర్తింపు లభించడం, భర్త యెడల స్త్రీకి ఓ సదభిప్రాయముం డటం, భర్తపై పూర్తి నమ్మకం ఉండటం, దాంపత్యజీవనం సుఖప్రదముగా జరగడం, వైభవమైన మృష్టాన్నభోజనం భుజించడం, తాంబూల సేవనం, పెదవులపై చిరు దరహాసం తద్వారా భర్తచే పొగడబడటం, ఇత్యాది శుభకరమైన పరిణామములు సంభవించును.

**26. శిష్యుని ప్రశ్న :- ఆగ్నేయ భాగము యొక్క దుష్ఫలితాలను చెప్పగలరు.**

**గురువు సమాధానం :-** ఆగ్నేయము నైఋతి కన్నా ఎత్తు అయ్యి, పెరిగి, గోతులున్న, ద్వారమున్ననూ ఇతరత్రా దోషములున్నచో ఎన్ని కావాలంటే అన్ని దుష్ఫలితములు సంభవిస్తాయి. ముఖ్యంగా అగ్నిప్రమాదములు, **పరిష్కారానికి నోచని సమస్యల వలయంలో చిక్కుకోవడం,** ఇంట మగ వారు అత్యంత ఉద్రేకముగా ప్రవర్తించి ఆడవారిని చితగ్గొట్టడం, పశువును బాదినట్లుగా బాదడం, భార్యా భర్తలకు విడాకులు, గృహంయందలి గలాటాలు, ఆత్మహత్యా ప్రయత్నాలు, ఆత్మహత్యలు చేసుకోవడం, ఏపనీ జరుగకుండాపోవడం, నరాలు ఉబ్బేలాగున ఉద్రేకమైన ఆలోచనలు రావడం, భార్యను కోల్పోవటం, తద్వారా రెండవ పెళ్ళి చేసుకోవడం లేదా ఉంపుడుగత్తెతో కులకటం, అక్రమ సంబంధాలు, అబార్షన్లు జరగడం, పిచ్చి పట్టడం, ఇతరుల మెదడ్లు కొరుక్కు తినడం, పతనం, ఆర్థిక నాశనం, మోసగింపబడ్డం, మోసం చేయడం, మెట్టినింటికి వెళ్ళిన ఆడకూతురు పుట్టింటికి రావడం తద్వారా జరిగే కుటుంబ కలహాలు, మాట్లాడితే అల్లుళ్ళ పెత్తనాలు, యాక్సిడెంట్లు కావడం, చేసిన నేరానికి లేక చేయని నేరానికి అనుమానితుడై జైలుకెళ్ళడం, జైలు శిక్ష పడడం, అనవసర తగాదాలలో ఇరుక్కోవడం, దుర్మార్గుల చేతుల్లో తన్నులు తినడం ఇతరత్రా దుష్పరిణామములు సంభవం.

**27. శిష్యుని ప్రశ్న :- దక్షిణ భాగము గురించి తెలుపుము?**

**గురువు సమాధానం :-** దక్షిణ దిశకు గ్రహాధిపతి కుజుడు, పాలకుడు యముడు, వాహనం దున్నపోతు. దక్షిణమునకు గ్రహాధిపతి అంగారకుడు (కుజుడు). సాధారణంగా కుజ దోషమున్న వారికి దక్షిణ భాగం కూడా దోషం కలిగి ఉంటుంది. గురువర్గమునకు కుజుడు విశ్వాసపాత్రుడు. గురుగ్రహము సౌమ్యగ్రహము. అత్యంత బలవంతుడైన శని గ్రహానికి గురుగ్రహము తట్టుకోలేనందువల్ల సర్వేశ్వరుడు కుజుని సృష్టి కావించాడు. శనికి తత్సమానమైన శక్తి కలిగినవాడు. మీరుకూడా అక్కడక్కడా జాతకంలో కుజదోషం ఉంది అని విని ఉంటారు. దిక్కులలో శని పశ్చిమాన్ని ఆక్రమించగా, తత్సమానంగా కుజుడు దక్షిణాన్ని ఆక్రమించివున్నాడు.

వాస్తు శాస్త్రంలో పడకగదికి అతి ప్రాముఖ్యమైన విలువ కలదు. ఈ అతి సూక్ష్మమైన విషయాన్ని పట్టుకొని పడక గదిని ఎలా నిర్మించాలి, అందు తీసుకోవలసిన జాగ్రత్తలు, మహాద్భుతమైన ఫలితాలను ఒసంగే పడక గదులను ఎలా నిర్మించుకోవాలి, పడక గదిలో స్నానాల గదిని ఎలా నిర్మించుకోవాలి, ఫర్నీచర్‌ను ఎక్కడ ఉంచుకోవాలి, అటకలను ఏర్పాటు చేయు విధానము, పడక గదిలో టీ.వి.ను ఎక్కడ ఉంచాలి, ద్వారములను ఎక్కడ ఏర్పాటు చేసుకోవాలి అను అతి ముఖ్యమైన ఎన్నో విషయాలను సంపూర్ణంగా తెలియజేస్తూ విడుదల చేసినటువంటి పుస్తకం – **"పడకగది – వాస్తు"** *e-book* ను తక్కువ వెలకే విడుదల చేయడమైనది. ఈ పుస్తకం కొన్న తరువాత పడకగదికి వాస్తు శాస్త్రంలో ఇంతటి విలువ కలదాయని ఆశ్చర్యపోగలరు. ఇప్పుడే స్వంతం చేసుకోండి.

– రచయిత : సురేష్.

**28. శిష్యుని ప్రశ్న :- దక్షిణ భాగము సత్ఫలితాల గురించి తెలపండి.**

**గురువు సమాధానం :-** దక్షిణ దిక్కు ఉత్తరము కన్ననూ మెరక అయ్యి (ఎత్తు), ఏ గుంటలూ లేకుండగా, వంకర టింకర లేకుండగా ఉన్నచో ఆడవారికి చక్కటి ఆలోచనలు, వారి మాటలో బలము, మగవారికన్నా ఆడవారికే కాస్త గుర్తింపు ఎక్కువ, స్పష్టత కలిగిన మాట, ఐశ్వర్యము, సమృద్ధిగా ధనము, రైతుల ఇళ్ళలో అయితే సమృద్ధిగా పాడి, కొత్త ఆస్థులు కొనుగోలు చేయడం, బంగారు కొనుగోలు చేయడం, వంటినిండా నగలు ధరించడం, జేబునిండా ధనం, ఆడపిల్లలకు త్వరగా పెళ్ళిళ్ళు కావడం, ఆడపిల్లలు విదేశాలకు వెళ్ళడం, మంచి దాంపత్య జీవనం లభించడం, తాంబూల సేవనం, ఎర్రగా పండిన నోరు, పెదవులపై నవ్వు, సునిశిత దృష్టి, ఎదుటివారిని సరిగా అంచనా వేయడం, ఇచ్చిన అప్పులు త్వరగా వసూలు కావడం, చేస్తున్న వ్యాపారం త్వరగా అభివృద్ధి చెందడం తదితర శుభములు కలుగును.

**28. శిష్యుని ప్రశ్న :- దక్షిణ భాగము యొక్క దుష్ఫలితాలను తెలపండి.**

**గురువు సమాధానం :-** దక్షిణదిక్కు ఉత్తరముకన్ననూ పల్లముగా ఉన్నచో, వంకర టింకరగా ఉన్నచో, నైఋతి మూల లేక ఆగ్నేయమూలలోనో ఎక్కువగా పెరిగి గుంటలు, కుంటలు, పెద్ద కాలువలు, వాలు వరండాలు, దక్షిణ నైఋతి భాగంలో వాకిళ్ళు తదితర దోషములు ఉన్నప్పుడు ఆ ఇంటి ఇల్లాలు అనారోగ్య పీడితురాలై ఏ సుఖానికీ నోచదు. ధననష్టము, అనారోగ్యము, మానసికబాధ, ఉన్నది అమ్ముకోవడం, దుర్వ్యసనాలు, మరణాలు తదితరములు సంభవము. దక్షిణ భాగ విషయంలో జాగ్రత్తగా ఉన్నచో ఆర్థిక పరిపుష్టి, ఇంటి ఇల్లాలు సుఖపడడం జరుగుతుంది.

**29. శిష్యుని ప్రశ్న :- నైఋతి భాగము గురించి తెలుపుము.**

**గురువు గారి సమాధానం :-** నైఋతి మూలకు గ్రహాధిపతి రాహువు, పాలకుడు నిరతుడు (నిర్రృతి) అనే రాక్షసుడు. వాహనం శవము లేదా మానవ శవము. రాక్షస బుద్ధి ఎక్కడకు పోతుంది. అల్లరి ఎక్కువ. అందుకే బరువులు కాస్త ఎక్కువ మోపితే అల్లరి తగ్గుతుంది. బరువు పెరిగి అదుపులో ఉంటాడని నైఋతి భాగంలో ఎక్కువ బరువులు ఉంచాలని శాస్త్రం చెబుతున్నది. నైఋతి ఎంత బరువులు ఉంటే అంత శుభకరము. నైఋతి వెలితి పనికిరాదు. ఈశాన్యము జననానికి కారణమౌతే, నైఋతి మరణానికి కారణమని గుర్తుంచుకోండి. నైఋతి మూలకు గ్రహాధిపతి రాహువు, పాలకుడు నిరతుడు (నిర్రృతి) అనే రాక్షసుడు. వాహనం శవము లేదా మానవ శవము. రాక్షస బుద్ధి ఎక్కడకు పోతుంది. అల్లరి ఎక్కువ. అందుకే బరువులు కాస్త ఎక్కువ మోపితే అల్లరి తగ్గుతుంది. బరువు పెరిగి అదుపులో ఉంటాడని నైఋతి భాగంలో ఎక్కువ బరువులు ఉంచాలని శాస్త్రం చెబుతున్నది. నైఋతి ఎంత బరువులు ఉంటే అంత శుభకరము. నైఋతి వెలితి పనికిరాదు.

**30. శిష్యుని ప్రశ్న :- నైఋతి భాగము యొక్క సత్ఫలితాల గురించి తెలుపండి.**

**గురువు సమాధానం :-** నైఋతి బాగా ఎత్తుగా, ఉన్నతంగా, బలంగా, బరువుగా, తదితర శుభకరమైన అంశములు తోడైనచో నైఋతి సత్ఫలితములు ఆ ఇంటి వారికి లభించును. నైఋతి ఉన్నతంగా ఉన్న ఇంటివారు సకల సంపదలతో తులతూగుతారు. అష్టైశ్వర్యాలతో అలరారుతారు. ఇంట పెద్దవారికి సంఘము నందు ఓ గుర్తింపు మరియు వారి మాటకు బలము ఉంటుంది. భద్రతా భావము చక్కగా ఉంటుంది. వీరు ఇతరులకు భయపడడం అరుదు. పంచాయితీలు, వ్యవహారములు ఎక్కువగా ఉన్నవారు నైఋతి భాగమును మంచి

అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్త చేత పరిశీలింపచేయించుకొని తగినంత జాగ్రత్త తీసుకున్నచో అన్ని విధాలా మంచి జరుగును.

**31. శిష్యుని ప్రశ్న :- నైఋతి భాగము యొక్క దుష్ఫలితాల గురించి తెలపండి.**

**గురువు సమాధానం :-** నైఋతి గుంతలు కలిగి, మూలమట్టమునకు సరిగా లేకుండా, వాకిళ్ళు (తలుపులు) ఉండి ఇంటి నైఋతికి ఏదైనా వీధిపోటు ఉన్నా, నైఋతిలో బావులు ఉన్నా, నైఋతి పెంపుకలిగి ఉన్నా, నైఋతిని భ్రష్టు పట్టడం లేదా చెడిపోవడం అంటారు. ఇటువంటి గృహాలయందు హఠాత్తు మరణాలు, ఆక్సిడెంట్లు, కాళ్ళు చేతులు విరగడం, మసాలా ఆహారాలు ఎక్కువగా తినడం, మాంసాహారం ఎక్కువగా భుజించడం, దుష్ప్రవర్తన, దుర్మార్గపు ఆలోచనలు, హత్యలు చేయువారుండడం, ఆర్థికంగా నాశనమవడం, అక్రమ సంబంధాలకు మొగ్గు చూపడం, దీర్ఘ రోగాలు, భయంకరమైన వ్యాధులకు దారి తీయడం జరుగును.

**32. శిష్యుని ప్రశ్న :- పశ్చిమ భాగము గురించి తెలపండి.**

**గురువు సమాధానం :-** పడమర దిక్కుకు గ్రహాధిపతి శని మహాత్ముడు, పాలకుడు వరుణుడు, వాహనం మొసలి. ఈ మూడూ ఒకరికి మించిన వారు ఒకరు. అందుకే ఎవరికైనా బాగా జరుగకపోతే వారు మీతో "నాకు శని పట్టింది. అందుకే సరిగా జరుగడం లేదు" అని అంటుంటారు. నవగ్రహాలలో శని గ్రహానికి ఓ ప్రత్యేకమైన స్థానము ఉన్నది. ఇక వరుణుని విషయానికి వస్తే ఏదైనా జరిగినప్పుడు "హమ్మయ్య! వర్షం వచ్చి ఆగినట్లయ్యింది" అని అంటూండడం మీరు వినే ఉంటారు. ఇక మొసలి విషయానికొస్తే "మొసలి పట్టు", "మొసలి పట్టుకున్నట్లు పట్టుకుంటాడు వాడు" అని అంటూండడం మీరు వినే ఉంటారు. వీరు పట్టడం అరుదు. పడితే విడవడం కుదరదు.

**33. శిష్యుని ప్రశ్న :- పశ్చిమ భాగము సత్ఫలితాల గురించి తెలపండి.**

**గురువు సమాధానం :-** పశ్చిమ భాగం ఉన్నతంగా ఉండి ఏ దోషమూ లేకుండుగా ఉన్నట్లయితే మంచి సత్ఫలితాలు, శుభములు, లాభములు, కీర్తి ప్రతిష్ఠలు, ఇంట పెద్దవారికి సంఘమునందు ఓ ప్రత్యేకమైన గుర్తింపు, భూతల స్వర్గము, బలము, ధైర్యము అనునది ఆ ఇంటి చిరునామా అవుతుంది. ఆరోగ్యము బాగుండి అన్ని విషయాలలో సమర్థులుగా ఉండి స్త్రీలు కూడా సుఖజీవనాన్ని గడుపుతూ చక్కటి వైవాహిక దాంపత్య జీవితాన్ని అనుభవిస్తారు.

**34. శిష్యుని ప్రశ్న :- పశ్చిమ భాగము దుష్ఫలితాల గురించి తెలపండి.**

**గురువు సమాధానం :-** పశ్చిమభాగము గుంతలు, బావులు, పల్లముగా ఉండడం, ఇంటిలోపలి భూమి కన్నా పల్లముగా ఉన్నచో, పశ్చిమ భాగము పెరిగిననూ తదితర దోషములు ఏవైనా ఉన్నచో ఆ ఇంట యజమాని మరణించడం, ఒకవేళ ఉన్ననూ అనారోగ్య పీడితుడై బాధపడుతూండడం, దీర్ఘరోగాలు, కోర్టు వ్యవహారములు, శత్రువులకు బలం పెరగడం, ఉన్న కీర్తి, పేరు నాశనమవడం, ఆర్థిక పతనం, విధవ పెత్తనం చేయడం, మగవారికన్నా ఆడవారు ఎక్కువగా ఉండడం, ఆడవారి మాటే ఎక్కువగా చెల్లడం, మగ సంతతి అభివృద్ధి చెందకపోవడం తదితరములు సంభవించును.

**35. శిష్యుని ప్రశ్న :- వాయవ్య భాగము గురించి తెలపండి.**

**గురువు సమాధానం :-** వాయువ్య మూలకు గ్రహాధిపతి చంద్రుడు, పాలకుడు వాయుదేవుడు మరియు వాహనం జింక. మూడింటినీ గమనిస్తున్నారు కదూ! వీటిలో రెండు అత్యంత వేగవంతమైనవి. ముఖ్యంగా వ్యాపారములు చేసుకొనువారు షేర్లు, తదితర పెట్టుబడుల వ్యాపారం చేసేవారు వాయువ్య విషయంగా తగిన భద్రతా, జాగ్రత్త చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఈ వాయువ్య భాగము ఇంట ఆడవారిపై మరియు మూడవ సంతతిపై ఎక్కువగా ప్రభావం చూపించును.

**36. శిష్యుని ప్రశ్న :- వాయవ్య భాగము యొక్క సత్ఫలితాల గురించి తెలపండి.**

**గురువు సమాధానం :-** వాయువ్య దోషము ఏమియూ లేకుండా ఉన్నచో మానసికంగా ఇంటివారు స్థిరత్వము కలిగి ఉంటారు. మరియు ఇంట ధనము నిలువ ఉండును. వ్యాపారము బాగుగా జరుగును. ఆడవారు కులాసాగా ఉందురు. ఇంట స్త్రీ సుఖపడును. సంతానము అభివృద్ధి అగును. మేధావుల జననం, తెలివితేటలు సమృద్ధిగా ఉండటం, ఆర్థిక భద్రత, ఇతరత్రా.

**37. శిష్యుని ప్రశ్న :- వాయవ్య భాగము యొక్క దుష్ఫలితాల గురించి తెలపండి.**

**గురువు సమాధానం :-** ఒక్క మాటలో చెప్పాలంటే వాయువ్యదోషమంటే చేతిలో నిప్పు కణిక ఉన్నట్లే. వాయవ్య మూల వల్ల సత్ఫలితములు తక్కువ, దుష్ఫలితములు భారీగా ఎక్కువ. వాయవ్యము పెరిగిననూ, గుంతలు, బావులు, పెద్ద కాలువలు, వాకిళ్ళు (తలుపులు) ఉత్తర వాయువ్య వీధిపోటు, ఇంటికి ఆనుకొని ఇంటిలోపలి నేలకన్నా పెద్ద అరుగులు ఉండి, తదితరముల దోషములు ఉన్నచో ఇంటివారికి మానసిక శాంతి అసంభవం. మనిషి మనస్సుపై ఈ వాయువ్య మూల దోషం అత్యధికముగా ఉండును. ఎక్కువగా పిచ్చిపట్టినవారిని గమనిస్తే వారింటికి వాయువ్య దోషాలు చాలా ఎక్కువగా ఉండడం గమనించడం జరిగినది. ముఖ్యంగా దివాళా తీసిన ఇళ్ళల్లో వాయువ్య దోషాలు ఎక్కువగా ఉంటాయి. వాయువ్య దోషమున్న వారికి ఋణములు (అప్పులు) తప్పనిసరి. అప్పులవారితో మానసిక అశాంతి నశించి పోవడం, ఏ పనిపై ధ్యాస లేకపోవడం, ఆత్మహత్యలు చేసుకోవడం, ఇళ్ళు అమ్ముకు వెళ్ళిపోవడం, అప్పులు వల్ల వేగలేక ఇంటిని తాకట్టుపెట్టడం లేదా అప్పుల వారికి అమ్మివేయడం, పరాధీనము గావించడం, వ్యాపార నష్టాలు, మగవారిపై స్త్రీకి ఉన్న సదభిప్రాయము తొలగి పోవడం, మనోచాంచల్యం, అక్రమ పద్ధతుల ద్వారా ధనాన్ని ప్రోగుచేయడం, అబద్ధాలు ఎక్కువ మాట్లాడడం, అనవసరమైన విషయాలను ఎక్కువ చేసి ఉన్నవారి మధ్యలో అవమానాలపాలు కావడం లేదా విలువ తగ్గిపోవడం, రాజుగా ఉన్నవాడు బికారిలా అయిపోవడం, స్థిరమైన భద్రత కలిగిన జీవితం కలలో మాత్రమే లభించడం తదిరములు సంభవం.

**38. శిష్యుని ప్రశ్న :- ఉత్తర భాగము గురించి తెలపండి.**

**గురువు సమాధానం :-** ఉత్తరము దిక్కుకు గ్రహాధిపతి బుధుడు, పాలకుడు కుబేరుడు, వాహనం గుఱ్ఱము. ఏదైనా ఒక వివాహానికి వెళతాము. అత్యంత ఆడంబరముగా, విపరీతమైన ఖర్చుపెట్టి వివాహం చేయడం గమనించినవారు “ఆయనకేం కుబేరు డంతటివాడు.” అని ఇలా మాట్లాడుకుంటూడడం మీరూ వినే ఉంటారు. కలికాలం ప్రారంభంలో సాక్షాత్తూ శ్రీ శ్రీనివాసుడైన ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి సైతం అప్పిచ్చినవాడు కుబేరుడు. లక్ష్మీదేవి సమానుడు. లక్ష్మిదేవి తరువాత అంతటివాడు.

**39. శిష్యుని ప్రశ్న :- ఉత్తర భాగము యొక్క సత్ఫలితాల గురించి తెలపండి.**

ఒక పుస్తకాన్ని తయారు చేయడమంటే ఎంత కష్టమో కేవలం రచయితకు మాత్రమే తెలుస్తుంది. లేదా రచన విలువ తెలిసిన పాఠకులకు తెలుస్తుంది. ఇతరులు దీని విలువ మరియు ప్రాముఖ్యత తెలుసుకోలేరు. సాధారణంగా పాఠకులు చక్కని విజ్ఞతను కలిగి ఉంటారు. అందుకే రచయిత యొక్క ఇతర రచనల కోసం ఆతృతగా ఎదురు చూస్తుంటారు.

2004వ సంవత్సరంలో శుభవాస్తు పుస్తకం వచ్చినప్పుడు ఒక గొప్ప వాస్తు సిద్ధాంతి నాకు ఫోన్ చేసి ఇంత చెత్త పుస్తకాన్ని ఎందుకు వ్రాశావు! నా జీవితంలో ఇంతటి ఘోరమైన పుస్తకాన్ని నేను ఎప్పుడూ చూడలేదు అని అన్నారు. తరువాత సంవత్సరంలో నాకు ఫోన్ చేసి మిగిలిన పుస్తకాలు ఎప్పుడు వస్తాయని ఎంతో గౌరవంగా మాట్లాడారు. ఆశ్చర్యపోవడం నా వంతు అయింది. నేను అడిగిన ప్రశ్నకు సమాధానంగా మాకు వయస్సు ఎక్కువ, నీకు వయస్సు తక్కువ, కానీ అపారమైన అనుభవాన్ని సంపాదించుకున్నావు అని అన్నారు. ఒక శాస్త్రమును రచించు సమయమున ఎన్నో సాధారణ విషయాలను పరిగణనలోకి తీసుకోవలసి వస్తుంది. అన్నీ విషయాలను క్రోడీకరించి పాఠకుల అమృత హృదయాలను తాకునట్లుగా రచన ఉండాలని నా అభిప్రాయము. అందుకే నేను వ్రాసిన పుస్తకాలను అడిగి మరీ కొనడం జరుగుతున్నది. ఇతర రచనలు ఎప్పుడు వస్తాయని అడిగే పాఠకుల సంఖ్య చాలా అధికమైనది. ఒక రచయితగా ప్రజలు ప్రేమగా ఇస్తున్న ఈ బహుమతులు జీవితంలో సరిపోవా! మీ అభిమాన వాత్సల్యము మరియు ఆశీర్వాదము వల్లనే నేడు మన www.SubhaVaastu.com వెబ్‌సైట్ ప్రపంచంలోనే అత్యంత పెద్దదిగా గుర్తింపు పొందినది. దినమునకు 25 వేల మందిపైన వెబ్‌సైట్‌ను చూడడానికి వస్తున్నారంటే అది కేవలం మీ సహకారము వల్ల మాత్రమే సాధ్యమైనది.

దాదాపుగా 10 సంవత్సరాలుగా ప్రతి e-books ను ప్రజలందరికీ ఉచితంగా అందజేయడం జరిగింది. అయితే నేడు ఒక మాసమునకు దాదాపుగా ఈ వెబ్‌సైట్ యొక్క ఖర్చు 50,000/- రూపాయలు దాటి పోతున్నది. అందువల్ల ఉచితంగా పుస్తకాలను ఇవ్వలేకపోతున్నాము. ఈ పుస్తకము నందలి మిగతా భాగమును చదవలెనన్న మీరు ఈ లింక్ యందలి బ్యాంక్ నందు 5 యు.ఎస్. డాలర్లను కట్టవలసిందిగా తెలుపుటకు బాధగా ఉన్ననూ తప్పడం లేదు. మన రూపాయలలో 250 రూపాయలను బ్యాంక్ నందు జమ చేయగలరు. బ్యాంక్ లింక్ :- http://www.subhavaastu.com/vastu-payments.html

ఎన్నో లక్షలు పోసి www.SubhaVaastu.com ను తయారు చేసిన విషయము మీకు తెలిసినదే. డెస్క్‌టాప్ వాల్‌పేపర్స్ దాదాపుగా 21,650 దాటి పోవడం మీకు తెలుసా. ఈ లింక్ ద్వారా వాల్‌పేపర్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. http://www.subhavaastu.com/wallpapers-section.html

ఇతర వాస్తు పుస్తకాల కొరకు ఈ లింక్‌ను క్లిక్ చేయండి. http://www.subhavaastu.com/free-vastu-ebook-downloads.html

our e-mail is : subhavaastu@gmail.com

త్వరలో భారతదేశంలోని అన్ని బాషల్లోనూ మన వెబ్‌సైట్ విడుదల కాబోతున్నది.

రచయిత
- సురేష్
సెల్ :- 098481 14778.